మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manantionalistvoice.com epaper.manantionalistvoice.com



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 205 | 31 శుక్రవారం, జూలై 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం





## రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి

02

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

## ఎన్నికల్లో గెలవకుండా మంత్రిగా ఇంకెంతకాలం

వరుసగా రెండుసార్లు మంత్రిగా కొనసాగడం సరికాదు

బీహార్ మంత్రి దీపక్ ప్రకాశ్‌ను ఉద్దేశించి సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జూలై30నేషనలిస్ట్ వాయిస్**

ఎన్నికల్లో గెలవని వ్యక్తిని ఇంకెంతకాలం మంత్రిగా కొనసాగిస్తారని బిహార్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దీపక్ ప్రకాశ్ ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసింది. ఆరు నెలల గడువు ముగిసిన తర్వాత కూడా ఆ పదవిలో కొనసాగించడంపై సమాధానం చెప్పాలని సమ్రాట్ చౌధరీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

మిగతా 2లో



## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

దశలవారీగా అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై30నేషనలిస్ట్ వాయిస్**

పేదలకు ఇంటిచింత లేకుండా చేయాలనే ఇందిరమ్మ ఇళ్లను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. విడతల వారీగా పేదలందరికి ఇంటికలను సాకారం చేస్తామని అన్నారు.

మిగతా 2లో



# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

*పొంగిపొర్లుతున్న వాగులు వంకలు*

*ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు*

*మేడిగడ్డ వద్ద వరద ఉధృతితో 85 గేట్లు ఎత్తివేత*

*శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి*

*కడెం జలాశయానికి భారీగా వరదనీరు చేరిక*

*భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం*

*ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత*

**హైదరాబాద్,జూలై30నేషనలిస్ట్ వాయిస్**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి.

మిగతా 2లో



## చైనా నుంచి ఇరాన్‌కు ఆయుధాలు

### చైనా తీరుపై ట్రంప్ అసహనం

**వాషింగ్టన్,జూలై30నేషనలిస్ట్ వాయిస్**



అమెరికా విమానాలు, హెలికాప్టర్లకు తల నొప్పిగా మారిన కొన్ని ఆయుధాలను చైనా నుంచి ఇరాన్ కు సరఫరా చేసేందుకు రంగం సిద్ధమైంది. వీటి రవాణాకు పాకిస్థాన్‌ను మార్గంగా ఎంచుకొన్నట్లు అంతర్జాతీయ వార్తా సంస్థ సంచలన కథనం ప్రచురించింది. దీంతో అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. పాక్ పేరు ఎత్తకుండా చైనాపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చైనా ఆయుధాల సరఫరా విషయం తెలుసుకొని తాను నిరాశకు గురైనట్లు పేర్కొన్నారు. తాము ఇరాన్‌కు ఆయుధాలు విక్రయించ బోమని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్వయంగా తనకు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. చైనా, రష్యాల నుంచి ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేయవద్దని గత వారం ట్రంప్ హెచ్చరికలు కూడా జారీ చేశారు. చైనా నుంచి దాదాపు 60 మిలియన్ డాలర్లకు పైగా విలువైన 400 షోల్డర్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల కొనుగోలుకు ఒప్పందం జరిగింది.

## అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ

జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సుల నిర్వహణ

అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూలై30నేషనలిస్ట్ వాయిస్**

అంగన్‌వాడీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



## వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

**హైదరాబాద్, జూలై30నేషనలిస్ట్ వాయిస్**

వాయుగుండం ప్రభావం నేపథ్యంలో భారీ వర్శాలు కురిసే అవకావం ఉండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి సూచించారు. ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనిస్తున్న తీవ్ర వాయుగుండం, చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావంతో

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు
- అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి అధి కారులను ఆదేశించారు.

మిగతా 2లో



## సూపర్ ఎల్ నినోపై అప్రమత్తం చేయాలి

రిజర్వాయర్లలో నీటిని తాగునీటికి వినియోగించాలి

రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి

జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సూపర్ ఎల్ నినో పై వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీ లో మంత్రుల సమీక్ష

02

## వర్షాలపై మంత్రి కోమటి రెడ్డి ఆరా

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన

**హైదరాబాద్,జూలై30నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణలో రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల వల్ల ముందు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు.

మిగతా 2లో

## పంపులను ఆన్ చేసి జలాశయాలను నింపాలి

రిజర్వాయర్‌లను నింపాలనే సోయి రాకపోతే ఎలా

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

**హైదరాబాద్,జూలై30నేషనలిస్ట్ వాయిస్**

గోదావరి, కృష్ణా నదుల ఎగువన కురుస్తున్న వర్షాలతో భారీగా వరద వచ్చి చేరుతోంది.

మిగతా 2లో



## సోషల్ మీడియాలో ప్రధాని రాజీనామా లేఖ

ఫేక్ లేఖగా గుర్తించిన కేంద్ర సంస్థ పిఐబి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన

02



### రాజ్యసభకు చేరిన ప్రశ్నాపత్రాల లీకేజీ నిరోధక బిల్లు

లీకులపై కఠిన చర్యల కోసమే బిల్లు అని చెప్పిన

విద్యార్థులపై లాఠీఛార్జ్‌పై అమిత్ క్షమాపణలు చెప్పాల

02

## భారీ వర్షాలు కురిసే ఛాన్స్

ఆదిలాబాద్, జగిత్యాలకు రెడ్ అలర్ట్



02

### మోడీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలి

కాక్రోచ్ చీఫ్ అభిజిత్ దీప్కే హెచ్చరిక

02

# కార్పోరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి



తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి

పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దేందుకే విద్యాశాఖ చూస్తున్నా

పిల్లలను హాస్టళ్లలో వేయడంతో దెబ్బతింటున్న కుటుంబ బంధాలు

మండలం క్లస్టర్‌గా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నాం

ఉపాధ్యాయుల పదోన్నతలపై అనుమానాలు వద్దు

2034 వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటా

సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూలై30నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణను విద్యాపరంగా అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్కూళ్లను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యా రంగాన్ని పూర్తిస్థాయిలో బలో పేతం చేసేందుకే రాష్ట్ర బడ్జెట్‌లో ఏకంగా 9 శాతం నిధులను ఖర్చు చేస్తున్నామని వెల్లడిం చారు.

మిగతా 2లో



# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

అలాగే రానున్న మరో మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు నదులు, ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రల్లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాపాతం తీవ్రమవడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని పలు కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయాలు సంతరించుకుంటున్న జలకళ రైతుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆనందాన్ని నింపుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం జలాశయంలోకి 12,900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. అలాగే, నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ఉన్న స్వర్ణ ప్రాజెక్టుకు ఉదయం వేళకు నీటి సామర్థ్యం అర టీఎంసీ దాటి, ఇన్ ఫ్లో దాదాపు 10 వేల క్యూసెక్కులకు చేరింది. నిర్మల్ జిల్లాకే తలమానికమైన కడెం ప్రాజెక్టుకు వరద నీరు విపరీతంగా పోటెత్తుతోంది. ఉదయం 11:00 గంటల సమయానికి కడెం ప్రాజెక్టుకు ఏకంగా 77,442 క్యూసెక్కుల భారీ ఇన్ ఎ÷–లో నమోదు కాగా, పరిస్థితికి అనుగుణంగా అధికారులు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అక్కడ నీటిమట్టం 6.320 మీటర్ల ఎత్తులో మెట్ల వద్దకు చేరడంతో తీరం కొత్త రూపు సంతరించుకుంది. గోదావరి జలాలు పోటెత్తడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి ఇన్ ఫ్లో భారీగా పెరిగింది. ఎన్డీఎస్ఏ సూచనలను పాటిస్తూ అధికారులు బ్యారేజ్ కి చెందిన మొత్తం 85 గేట్లను ఎత్తి ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో సమంగా 1,01,530 క్యూసెక్కులుగా కొనసాగు తుండటంతో గోదావరి ప్రవాహం దిగువకు వేగంగా పయనిస్తోంది. ప్రాజెక్టుల్లో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురియ నుండటంతో 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

# పంపులను ఆన్ చేసి జలాశయాలను నింపాలి

మొదటిపేజీ తరువాయి

కానీ ప్రాజెక్టులలోని అన్ని పంపులను ఆన్ చేసి, రిజర్వాయర్లను నింపుకోవాలనే సోయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూరాల నుంచి కిందున్న అన్ని రిజర్వాయర్లు, అన్ని పంప్‌సెట్లు ఆన్ చేసుకోవాలి.. అన్ని రిజర్వాయర్లు నింపుకోవాలి.. తాగునీటి అవసరాలకు మాత్రమే మేం నీళ్లిస్తాం.. వ్యవసాయానికి నీళ్లివ్వం అనే ధోరణిలో అధికారులు మాట్లాడుతున్నారు. దాదాపు నిన్న 45–50 వేల క్యూసెక్కుల పవర్ జనరేషన్ పేరు మీద నీళ్లు వదులుతున్నరు.. కానీ ఉన్న రిజర్వాయర్లను నింపాలి.. పంపులు ఆన్ చేయాలనేది మాత్రం విస్మరించారని అన్నారు. గోదావరి, కృష్ణా నదుల ఎగువన కురుస్తున్న వర్షాలతో భారీగా వరద వచ్చి చేరుతోంది. కొన్ని పంపులు ఆన్ చేశారు.. మరికొన్ని చేయలేదన్నారు. నీళ్లు వచ్చినప్పుడు ఒడిసి పట్టుకోవాలి కానీ వదలన్నీ బంద్ అయినప్పుడు ఏం చేస్తరని ప్రశ్నించారు.

# సూపర్ ఎల్ నినోపై అప్రమత్తం చేయాలి

మొదటిపేజీ తరువాయి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 30**

సూపర్ ఎల్ నినో ప్రభావంపై రైతులు, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సూపర్ ఎల్ నినోపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన పీపీటిని ప్రదర్శించారు. జిల్లా ఎల్ నినో ప్రణాళిక, తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా పరిధిలోని ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయి? వాటిలో నీటిమట్టం? జిల్లాలో ఎన్ని ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు? మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా? విద్యుత్ సరఫరా తదితర అంశాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సూపర్ ఎల్ నినో ప్రభావం దక్షిణ భారత దేశంపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వివరించారు. ఇప్పుడు రిజర్వాయర్లలో ఉన్న నీరు తాగునీటికి మాత్రమే వచ్చే ఏడాది జూలై వరకు వినియోగించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. రెండు రోజుల్లో కురిసిన వర్షం పంటలకు కొంత మేలు చేస్తుందని, కానీ పంట పూర్తిగా చేతికి వచ్చే వరకు ఉపయోగపడదని తెలిపారు. గత రెండు నెలలు సరిగా వర్షాలు సరిగా కురవక పంటల సాగు గణనీయంగా తగ్గిందని, వచ్చే నెలలో ఏ పంటలు సాగు చేస్తే మేలో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరుతడి, స్వల్పకాలిక పంటలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్ సాగు చేసేలా వివరించాలని పేర్కొన్నారు. వాటికి కావలసిన అన్ని విత్తనాలు అందుబాటులో పెట్టాలని సూచించారు. మంచి ప్రణాళిక ప్రకారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ముందుకు వెళ్లాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

**ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చూడాలి**

గత ఏడాదితో పోలిస్తే భూ గర్భ జలాలు రెండు మీటర్లకుపైగా లోతులోకి వెళ్ళాయని వెల్లడించారు. జిల్లాలోని అన్ని రిజర్వాయర్లలోని నీరు పంటలకు విడుదల చేసే అవకాశం లేదని, భూ గర్భ జలాల సమాచారం అధికారులు ప్రజలు, రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చూడాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ జలసిరి కింద బోర్ వెల్స్ రీచార్జ్ పనులు, పామ్ పాండ్స్ నిర్మాణ పనులు ముమ్మరంగా చేయించాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. జిల్లాలోని మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని, రిజర్వాయర్ల నీటిని పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పంపింగ్ కోసం కావాల్సిన మోటర్లు అదనంగా సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత, ఇతర ఇబ్బందులపై వచ్చే అసత్య ప్రచారాలు చేయకుండా చూడాలని సూచించారు. పోలీస్ అధికారులు శాంతి భద్రతల పరిరక్షిస్తూనే ప్రతీ అంశంపై దృష్టి సారించాలని ఆదేశించారు. సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

**రైతులకు అవగాహన కార్యక్రమాలు..**

ఎల్ నినో, పంటల మార్పిడిపై జిల్లాలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, ఇంచార్జి మంత్రి సూచనలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. జిల్లాలో తాగునీటి సరఫరా కోసం శ్రీ రాజరాజేశ్వర (మిడ్ మానేరు) జలాశయం కీలకమని తెలిపారు. గత ఏడాది జిల్లాలో లక్ష 85 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని, ఈ ఏడాది ఇప్పటి వరకు 78 వేలు సాగు అయిందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతు భరోసా అందుతున్న రైతులందరికీ ఈ విషయమై ఫోన్లకు సమాచారం పంపుతున్నామని వెల్లడించారు. ఆగస్టులో సాగు చేసే పంటలపై ఇప్పటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రైతులకు మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాకు ఆయిల్ పామ్ 1500 ఎకరాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 400 ఎకరాలు పూర్తి చేయించామని, మిగతా పురోగతిలో ఉందని వెల్లడించారు. తెలంగాణ జలసిరి కింద జిల్లాలో నీటి సంరక్షణ పనులు పకడ్బందీగా చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురిసే ఛాన్స్

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,జూలై30నేషనలిస్ట్ వాయిస్**

తీవ్ర వాయుగుండం నేపథ్యంలో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం గురువారం వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు జగిత్యాల జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ రెండు జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉమ్మడి నిజామాబాద్‌తోపాటు రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్‌తోపాటు హనుమకొండ, జనగాం, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని, పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం జిల్లాలోని చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో 45 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, లో – లెవల్ కాజ్‌వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. దీంతో రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదవారికి మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. మూడు, నాలుగో విడతలో ప్రతి ఒక్క అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం, మతం, పార్టీ అని చూడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్న ఈ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మొదటిపేజీ తరువాయి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 30**

గురువారం హైదరాబాద్ నుండి డి.జి.పి. సి.వి.ఆనంద్,ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వర్ష పరిస్థితులు,చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో 24ఐ7 పని చేసే కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్),జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని వరద ప్రభావిత ప్రాంతాలలో మోహరించి పూర్తి అప్రమత్తంగా ఉంచామని తెలిపారు.భారీ వర్షాల కారణంగా సమాచార వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, కూలిపోయే ప్రమాదం ఉన్న పాత భవనాలను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ జలాశయాలు,వాగులు, చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని,రహదారుల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా ర్యాపిడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పోలీసు శాఖతో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని సూచిస్తూ, "జీరో క్యాజువాలిటీస్" లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.రాష్ట్ర డి.జి.పి.మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులు




తప్పనిసరిగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను అనుసరించాలని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను మోహరించామని, అవసరమైన చోట ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.జిల్లా స్థాయిలో పోలీసు శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేసి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అందరు అప్రమత్తం ఉండాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కృతిక, స్వాతిక్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వర్షాలపై మంత్రి కోమటి రెడ్డి ఆరా

మొదటిపేజీ తరువాయి

ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, లో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్సీ నుంచి ఏఈ వరకూ అందరు పూర్తి అలెర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# మోడీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలి

మొదటిపేజీ తరువాయి

**పుణె,జూలై30నేషనలిస్ట్ వాయిస్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పదవికి రాజీనామా చేసి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఎద్దేవా చేశారు. దేశాన్ని పాలించడం కంటే ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మోదీ బాగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశాన్ని నడిపే బాధ్యతను మరో నాయకుడికి అప్పగించాలన్నారు. ఢిల్లీలో నిరసనలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత తొలిసారి తన స్వస్థలమైన మహారాష్ట్రకు అభిజీత్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అభిజీత్ దీప్కే మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో ఆందోళనలను విరమించిన తర్వాత వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి నిరసనకారులను గుర్తించి వేధిస్తున్నాయని ఆరోపించారు.

# సోషల్ మీడియాలో ప్రధాని రాజీనామా లేఖ

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూలై30నేషనలిస్ట్ వాయిస్**

ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేసినట్లు ఆయన సంతకంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా ఫేక్ అని కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం నిర్ధారించింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అలాంటి లేఖ ఏదీ విడుదల కాలేదని, మోదీ కూడా దానిపై సంతకం చేయలేదని స్పష్టం చేసింది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ ఫేక్ లెటర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారిక వర్గాల నుంచి నిర్ధారణ చేసుకోకుండా ఇలాంటి సందేశాలను నమ్మకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని 'ఎక్స్' వేదికగా పీఐబీ సూచించింది. 'ప్రధాని సంతకంతో ప్రచారంలో ఉన్న లేఖ పూర్తిగా ఫేక్.

# వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

జిల్లా స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రెవెన్యూ, విపత్తు నిర్వహణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, రాబోయే రెండు రోజుల్లో కురిసే వర్షాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి.

# రాజ్యసభకు చేరిన ప్రశ్నాపత్రాల లీకేజీ నిరోధక బిల్లు

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూలై30నేషనలిస్ట్ వాయిస్**

ప్రశ్నపత్రాల లీకేజీ నిరోధానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'పబ్లిక్ పరీక్షల (అనుచిత పద్ధతుల నివారణ) సవరణ బిల్లు 2026' రాజ్యసభ ముందుకు వచ్చింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీనిని సభలో ప్రవేశపెట్టారు. దీనిపై ఏడు గంటల పాటు చర్చించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ప్రశ్నపత్రాల లీకులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని, ఏమాత్రం సహించే ప్రసక్తే లేదన్నారు. పిల్లల భవిష్యత్తును ప్రమాదంలో పడేయడాన్ని అనుమతించ బోమన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత సంక్షేమాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ బిల్లు నిదర్శనమని చెప్పారు. ఈ బిల్లును తీసుకురావడానికి ప్రధాని ఏ మాత్రం ఆలస్యం చేయలేదని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి ప్రధాని మోదీ కుర్చీ కాపాడారని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మాట్లాడుతూ.. 'నీట్ పేపర్ లీక్ వల్ల చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పేపర్ లీక్ కాకుండా ప్రభుత్వం ఏమాత్రం ముందస్తు చర్యలు చేపట్టలేదు. 2024లోనే ఈ బిల్లును ఎందుకు తీసుకురాలేదు? దిల్లీలో విద్యార్థుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై అమిత్‌షా ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ ఘటనకు ఆయన బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. నీట్ ప్రశ్న పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బాష్పవాయువు కూడా ప్రయోగించారని తెలిపారు. పోలీసుల తీరుపై కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు.

# వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

## లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు

మొదటిపేజీ తరువాయి

జాతీయ గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్–1971 చట్టంలో మార్పుల కోసం కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం ఈ గేయానికి మరిన్ని రక్షణలు కల్పిస్తూ తాజా బిల్లును తీసుకొచ్చింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో ఈ గేయాన్ని రచించారు. ఆనంద్‌మఠ్ నవలలో భాగంగా తొలిసారి 1882లో ఈ గేయం ప్రచురితమైంది. ఇక ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయం ఆలాపనకు సంబంధించి కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు నూతన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది.

# కార్పోరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

ఓట్ల రాజకీయం కోసం కాకుండా, పిల్లల బంగారు భవిష్యత్తును దిద్ది తీర్చాలనే ఏకైక లక్ష్యంతోనే విద్యాశాఖ బాధ్యతలను తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గతంలో ఉన్నవారు ఇరిగేషన్ శాఖను ఎంచుకుంటే, నేను విద్యాశాఖ బాధ్యతను నా వద్దే ఉంచుకున్నా. 80 వేల పుస్తకాలు చదివానన్న నాయకుడి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. కానీ నా ప్రాధాన్యత ప్రాజెక్టులు కావు, పిల్లల చదువులే అని సీఎం అన్నారు. లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నా, ఉద్యోగానికి దరఖాస్తు రాసుకోలేని పరిస్థితి రాకూడదని, విద్యా ప్రమాణాలను పెంచడమే తమ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే పిల్లలను హాస్టళ్లలో వేయడం వల్ల కుటుంబ సంబంధాలు దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# సేవే అసలైన వేడుక...

## సేవా కార్యక్రమాలతో పిఐడి లయన్ డాక్టర్ గంటమనేని బాబురావు జన్మదినోత్సవం





### తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నీ నేస్తం వృద్ధాశ్రమంలో అన్నప్రసాదం -- దుప్పట్లు, దుస్తుల పంపిణీ

### 55 మంది వృద్ధులు, నిరుపేదలకు భోజన వితరణ జన్మదినాన్ని సేవా దినోత్సవంగా మార్చిన లయన్స్ సభ్యులు

### "బాబురావు చూపిన సేవా మార్గంలో మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతాం"

### అధ్యక్షుడు లయన్ డాక్టర్ జానకిరామ్ సీఆర్

**తూప్రాన్, జులై 30. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

జన్మదిన వేడుకలను కేవలం కేక్ కటింగ్, శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, సమాజంలోని నిరుపేదలు, వృద్ధులకు అండగా నిలిచే సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తేనే ఆ వేడుకకు నిజమైన అర్థం వస్తుందని మరోసారి నిరూపించింది తూప్రాన్ లయన్స్ క్లబ్. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ (గా×ఱ) లయన్ డాక్టర్ గంటమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెంకటాపూర్‌లోని "నీ నేస్తం" స్వచ్ఛంద సంస్థ వృద్ధాశ్రమంలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు ప్రేమతో అన్నప్రసాదం అందించడంతో పాటు, నిరుపేదలకు దుప్పట్లు, నూతన దుస్తులను పంపిణీ చేశారు. మొత్తం 55 మంది వృద్ధులు, పేదలకు భోజన వితరణ చేసి, వారికి ఆత్మీయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం కార్యక్రమానికి ప్రత్యే కతను తీసుకొచ్చింది. లయన్స్ సభ్యులు స్వయంగా భోజనం వడ్డిస్తూ, వృద్ధులతో కలిసి భోజనం చేయడం ద్వారా మానవీయ విలువలను చాటి చెప్పారు. సేవ పొందిన వృద్ధులు ఆనంద భాష్పాలతో లయన్స్ సభ్యులను ఆశీర్వదించడం అక్కడి ప్రతి ఒక్కరినీ కదిలించింది. సేవకు మారుపేరు... పిఐడి లయన్ డాక్టర్ గంటమనేని బాబురావు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్‌లో అత్యున్నత హోదాల్లో ఒకటైన లిపాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ (గా×ఱ)లిగా సేవలందించిన లయన్ డాక్టర్ గంటమనేని బాబురావు, దశాబ్దాలుగా సమాజ సేవలో విశిష్ట ముద్ర వేశారు. ఆరోగ్యం, విద్య, విపత్తు సహాయం, ఆకలి నివారణ, పేదల సంక్షేమం వంటి అనేక రంగాల్లో వేలాది సేవా కార్య క్రమాలకు నాయకత్వం వహించి లయన్స్ ఉద్యమానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. ఆయన సేవా స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అనేక లయన్స్ క్లబ్‌లు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నాయి. జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహించిన తూప్రాన్ లయన్స్ క్లబ్

**-నీ నేస్తం వృద్ధాశ్రమంలో 55 మందికి అన్నప్రసాదం**

**-నిరుపేదలకు దుప్పట్లు, నూతన దుస్తుల పంపిణీ**

**-వృద్ధులతో మమేకమైన లయన్స్ సభ్యులు**

-బాబురావు సేవా స్ఫూర్తిని కొనసాగిస్తామని క్లబ్ ప్రతినిధుల సంకల్పం, పిఐడి లయన్ డాక్టర్ గంటమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకుని వెంకటాపూర్ లోని నీ నేస్తం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న తూప్రాన్ లయన్స్ క్లబ్ సభ్యులు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, నూతన దుస్తులు పంపిణీ చేస్తున్న ఈ సందర్భంగా తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ జానకిరామ్ సీఆర్ మాట్లాడుతూ లయన్ డాక్టర్ గంటమనేని బాబురావు లయన్స్ ఉద్యమానికి చేసిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. వేలాది సేవా కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తూ, అనేక మంది లయన్స్ సభ్యులకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం తమకు గౌరవకరమైన విషయమని అన్నారు. "లయన్ బాబురావు గారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఆయన చూపిన సేవా మార్గం లోనే తూప్రాన్ లయన్స్ క్లబ్ మరింత విస్తృతంగా వైద్య శిబిరాలు, విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ, ఆకలి నివారణ, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుంది" అని పేర్కొన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు లయన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలను గుర్తించి వారికి అండగా నిలవడం గొప్ప మానవతా సేవ అని అభినందించారు. లయన్స్ క్లబ్ తరచూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను చాటుకుంటోందని కొనియాడారు. ఈ కార్య క్రమంలో తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ జానకి రామ్ సీఆర్, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ పచ్చిమట్ల మల్లేష్ గౌడ్ (ఆశాజ్యోతి డయాగ్నాస్టిక్), లయన్ కొక్కొండ చంద్రశేఖర్ రెడ్డి, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ సుష్మా దేవి, లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ వంగ భాస్కర్ రెడ్డి, లయన్ పుట్ట వెంకటేష్, లయన్ బి. రవి, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, లయన్ దేవత సాయికిరణ్ గుప్త (అడ్వకేట్), లయన్ డాక్టర్ ఎం.ఎస్. రెడ్డి, లయన్ శ్రీకాంత్ రెడ్డి, లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, లయన్ నేతి సాగర్ గుప్త, లయన్ సుమంత్, లయన్ కుమ్మరి రమేష్, లయన్ బుడ్డ భాగ్యరాజు, లయన్ నగేష్ (రాధిక డయాగ్నాస్టిక్), లయన్ డాక్టర్ ఎం. శేఖర్ బాబు, లయన్ బొడ్డు విజయభాస్కర్, లయన్ డాక్టర్ వీర్రాజు, లయన్ డాక్టర్ కల్లూరి సంతోష్ కుమార్ (డెంటిస్ట్) తదితరులు పాల్గొన్నారు.





# చేగుంటలో వన మహోత్సవం

**చేగుంట జులై 30 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

చేగుంట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫస్ట్ ప్రెసిడెంట్ ఘట్టమనేని బాబురావు జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు, క్లబ్ అధ్యక్షుడు రాజా నాకు రామచంద్రం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు పేదలకు సేవ చేయడం లక్ష్యం అని తెలిపారు, కార్యక్రమంలో సెక్రెటరీ బుర్క నాగరాజు, స్వర్గం సిద్ధ రాములు, సంపత్ పాల్గొన్నారు



# శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎంపీ

**చేగుంట జూలై 29 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

గురు పౌర్ణమి సందర్భంగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు దంపతులు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని బుధవారం దర్శించుకున్నారు. వేకువ జామున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఎంపీ కి స్వాగతం పలికి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు



# ఎస్ఐ సురేష్ యాదవ్ ను సన్మానించిన గంగాధర్

**నేషనలిస్ట్ వాయిస్ 30,మాద్గులపల్లి:**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఇటీవల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పంగ సురేష్ యాదవ్ ను గురువారం ఆబంగాపురం భారత రాష్ట్ర సమితి నాయకుడుపగిడిపల్లి గంగాధర్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పగిడిపల్లి గంగాధర్ ఎస్ఐ పంగ సురేష్ యాదవ్ కు శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ సురేష్ యాదవ్, మాట్లాడు తూమండలంలోఎలాంటిఅవాంఛనీ య సంఘటనలకు తావు లేకుండా శాంతి భద్రతలను కాపాడి లా అండ్ ఆర్డర్ ను అదుపులో ఉంచి ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్లబాబయ్య,పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ షేక్ జానీమీయా, కుక్కడంమాజీసర్పంచ్ అలుగుబెల్లిగోవిందరెడ్డి,నాయకులు నకిరేకంటి రాబర్ట్, గుండెబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర పథకాలు ప్రజలకు చేరువ కావాలి

## -పీఐబీ ఆధ్వర్యంలో 'వార్త' వర్క్‌షాప్ -కేంద్ర శాఖల అధికారులతో విస్తృత చర్చలు

**హైదరాబాద్, జూలై 30 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**







కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేసి, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటి ప్రయోజనాలను పొందేలా చర్యలు చేపట్టాలని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని కవాడిగూడ సీజీవో టవర్స్‌లో పీఐబీ ఆధ్వర్యంలో 'వార్త' వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ మీడియా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీ (ఐఎంపీసీసీ) పరిధిలోని వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూలు) ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖలు గత 12 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం సాధించిన ముఖ్య విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సమగ్రంగా వెల్లడించాయి. అలాగే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలు, మీడియా ద్వారా సమాచారాన్ని సమర్థవంతంగా చేరవేసే అంశాలపై అధికారులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ పీఐబీ విధులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపడుతున్న ప్రచార కార్యక్రమాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ శాఖలకు ప్రచార కార్యక్రమాల నిర్వహణలో పీఐబీ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించి, ఎక్కువ మంది లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయడమే పీఐబీ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు, పీఐబీ మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) అధికారులు పాల్గొన్నారు.

# ఇక్కడ పై చూపు ఉంటేనే బయటకు కోస్తాం

**చేగుంట జూలై 30( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్ట్)**

అడప దడప కురుస్తున్న వానలకు చేగుంట తహసిల్దార్ కార్యాలయ భవనం పైకప్పు పెచ్చులు పోయి ప్రమాద గంటికలు మోగిస్తున్నాయి. వివిధ సేవలు పొందడానికి నిత్యం కార్యాలయానికి రైతులు విద్యార్థులు ప్రజలు వస్తూ ఉంటారు, అప్రమత్తంగా లేకుంటే తల పగిలిపోవడం ఖాయం ప్రాణాలను కాపాడుకోవడానికి అధికారులతో పాటు ప్రజలు ఇకనుంచి శిరస్రానం పెట్టుకొని రావాలా అంటూ కొందరు మాట్లాడుకోవడం చర్చని యాంశమైంది.



# ప్రజావాణి దరఖాస్తుకు స్పందించిన అధికారులు....

## చిరుమర్తి చెక్‌డ్యాంతిరిగి నిర్మించాలని ఆదేశం.....

**మాడుగులపల్లి జూలై 30 నేషనలిస్ట్ వాయిస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిధిలోని చిరుమర్తిగ్రామరైతులు చెక్‌డ్యాం కట్ట ధ్వంసం పైదరఖాస్తుఅందజేశారు. ఈ అంశంపై కలెక్టర్ స్పందించి, మండల తాహాశీల్దార్ సరోజని పావని కి లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేశారు. తాహాశీల్దార్వెంటనే ఇరిగేషన్ ఏఈ వేణుగోపాల్, మండల ఆర్ఐ శ్యామ్, వీఆర్వో రామా రావులతో కలిసి చెక్‌డ్యాం కట్టను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిరుమర్తి గ్రామా నికి చెందిన రైతు కారింగు సైదులు చెక్ డ్యాం కట్టను తొలగించి వ్యవసాయ భూమిగా మార్చి సాగుచేస్తున్నట్లుతాహాశీల్దార్,విచారణలోతేలింది. ధ్వంసం చేసిన వ్యక్తి తిరిగియధా విధిగాకట్టనుపునర్నిర్మించాలని,లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసు కుంటామని ఇరిగేషన్, ఏఈఈవేణుగోపాల్ హెచ్చరించారు. చెక్‌డ్యాం కట్ట కోతకు గురైతే చుట్టుపక్కల ఉన్న వ్యవసాయభూము లన్నీవరదనీటిలో కొట్టుకుపోయే ప్రమాదం ఉందనిరైతులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు. వ్యవసాయ మోటార్ల వద్దకు వెళ్లేందుకుసైతం దారి లేకపో వడంతోఇబ్బందిగామారిందని తెలిపారు.



# జలసిరిపై ప్రత్యేక గ్రామ సభ

## -ప్రతిఇంటికి ఇంకుడుగుంత నిర్మించాలి

## -సర్పంచ్ ఉమా రాణి వెంకన్న

**మాడుగుల పల్లి జూలై 30 నేషనలిస్ట్ వాయిస్ :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని సీత్యాతండ గ్రామ పంచాయతీకార్యాలయంలో తెలంగాణ జలసిరి పథకం పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ రాయరపు ఉమారాణి–వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సభలో జల సంచాయి జన్ భాగీదారి, వాటర్ బాడీ గ్రామీణ్ జీర్ణోద్ధరణ పథకం గురించి అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ రాయరపు ఉమారాణి–వెంకన్న మాట్లాడుతూ, నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంట నిర్మాణా లను చేపట్టి భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో సీత్యాతండ గ్రామ పంచాయతీలో జల సంరక్షణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ కార్యదర్శి లింగంపల్లి వెంకన్న, అంగన్వాడి టీచర్ వాంకుడోత్ గీత, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మాడుగుల చుక్కయ్య, ధనుంజయ, శంకర్, జయేందర్, భగవాన్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# చౌడాపూర్ మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయండి

## పరిగి డీఎస్పీ శ్రీనివాస్ కు వినతిపత్రం ఇచ్చిన జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్:

**చౌడాపూర్ (నేషనలిస్ట్ వాయిస్ ప్రతిని)31**

చౌడాపూర్ మండల కేంద్రం గా ప్రకటించి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయలేదు అని వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్ పరిగి డీఎస్పీకీ వినతిపత్రం ఇవ్వటం జరిగింది జిల్లాలు విభజన సమయం లో ఉమ్మడి కులకచర్ల మండలం లో ఉన్న కొన్ని గ్రామాలు మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట్ మండలంలో కొన్ని గ్రామలు కొత్తపల్లి పుర్సపల్లి లింగన్నాపల్లి మరికల్ మల్కాపూర్ చాకల్ పల్లి మొగుళ్ళపల్లి పుర్సంపల్లి గ్రామాలు నవాబ్ పేట్ లో కలిపారు తరువాత చౌడాపూర్ మండలం ఏర్పటు చేయాలనీ చుట్టుపక్కల గ్రామాల ప్రజల కోరిక మేరకు నవాబ్ పేట్ లో కలిసిన గ్రామాలను తిరిగి వికారాబాద్ జిల్లా లోకి తీసుకొని చౌడాపూర్ మండలం కేంద్రం ప్రకటించారు అప్పటి నుంచి కొన్ని గ్రామాలు ప్రజలు కులకచర్ల పోలీస్ స్టేషన్ కీ పోతున్నారు కొన్ని గ్రామాల ప్రజలు నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ కు పోతున్నారు ఆలా కాకుండ చౌడాపూర్ కొత్తగా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి. వెంకటేష్ కోరరూ సానుకూనలంగా స్పందిస్తూ పై అధికారులు దృష్టికి తీసికెళ్లి పరిస్కారం చేస్తామని డీఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమం లో పరిగి సి.ఐ కొండల్ రెడ్డి ఉమ్మడి కులకచర్ల మండల ఎస్ ఐ రమేష్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ సర్పంచ్ నవీన్ కుమార్ పిఏసిఎస్ వై చేర్మెన్ ఏల్పటి అశోక్ కుమార్ సలీమ్ బి. రాము యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల పక్కన సెల్ టవర్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళన

## విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తుతో ఆటలాడొద్దని 16వ వార్డు ప్రజల డిమాండ్

## నిర్మాణం ఆపకపోతే జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తామని హెచ్చరిక

**తూప్రాన్, జులై 30 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

తూప్రాన్ మున్సిపాలిటీ 16వ వార్డులోని అక్షర స్కూల్ సమీపంలో ప్రతిపాదిత సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కాలనీ వాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. పాఠశాలకు అతి సమీపంలో సెల్ టవర్ నిర్మించడం వల్ల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, పిల్లల భవిష్యత్తుతో ఆటలాడవద్దని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ టవర్ నిర్మాణానికి కొందరు వ్యక్తులు శ్రీకారం చుట్టడంతో స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వెంటనే నిర్మాణ పనులను నిలిపివేసి, ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను కోరారు. కాలనీ వాసుల డిమాండ్‌కు స్థానిక 16వ వార్డు కౌన్సిలర్ బొడ్డు జోష్నా వేణు మద్దతు ప్రకటించారు. ప్రజల ఆందోళనలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. అధికారులు తక్షణమే స్పందించి టవర్ నిర్మాణ పనులను నిలిపివేయకపోతే జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఆందోళనను ఉద్ధృతం చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బొడ్డు జోష్నా వేణు, నవ్వుతు శ్రీనివాస్, గంప సిద్ధిరాములు, గడ్డం శ్రీనివాస్, గట్టు శేఖర్, కె. వేణుగోపాల్, వీరేష్, సిద్ధి రాములు, అక్షర స్కూల్ యాజమాన్యం, కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## - ప్రజలకు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సూచనలు






**వికారాబాద్ జిల్లా, (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి), జూలై 30:**

రాబోయే 48 గంటల పాటు వికారాబాద్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో అత్యవసర పరిస్థితులకు వెంటనే స్పందించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, పంచాయతీ రాజ్ తదితర శాఖలతో సమన్వయం కొనసాగించాలని సూచిం చారు. అంబులెన్సులు, వైద్య బృందాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు ఉధృతంగా ప్రవహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దాటేందుకు ప్రయత్నిం చవద్దని ప్రజలను హెచ్చరించారు. అత్య వసరం అయితే తప్ప బయటకు రావద్దని, చిన్నా రులను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనివ్వవద్దని సూచించారు. పాత ఇళ్లలో నివసించే కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని, శిథిల భవనాలు, చెట్లు, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండరాదని పేర్కొన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండటం, గుంతలు కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వాహన దారులు అత్యంత జాగ్రత్తగా, నెమ్మదిగా ప్రయాణించాలని సూచించారు. గ్రామ సర్పంచ్‌లు, ఇతర శాఖల అధికారులతో కలిసి వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రమాదకర వాగులు, కల్వర్టులు, వరద ముంపు ప్రాంతాల వద్ద రోడ్డు బ్లాక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం, ట్రాఫిక్ మళ్లించడం, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్–-100 లేదా వికారాబాద్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ -- 8712670056 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామసభలో అభివృద్ధి కార్యాచరణకు దిశానిర్దేశం

## నీటి సంరక్షణే భవిష్యత్‌కు భరోసా - రాకొండలో ఎస్ఐఆర్ సర్వే 95 శాతం పూర్తి

**దోమ, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, జూలై 30:**




దోమ మండలంలోని రాకొండ గ్రామంలో సర్పంచ్ మచ్చేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, సుస్థిర గ్రామీణ మౌలిక వసతుల (ఎస్ఆర్ఐ) పనులు, నీటి సంరక్షణ చర్యలు, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పురోగతిపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, భవిష్యత్తులో నీటి కొరతను నివారించేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, వ్యవసాయ బోర్ల వద్ద రీచార్జ్ గుంతలు నిర్మించాలని, పంట పొలాల్లో పంట కుంటలు తవ్వించాలని, గ్రామానికి ప్రత్యేక నీటి కుంటను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ చర్యలతో భూగర్భ జలాలు పెరిగి, వర్షాభావ ప్రభావం తగ్గుతుందని తెలిపారు. "ప్రతి నీటి చుక్కను వడవోసి పడదాం -- భవిష్యత్తును కాపాడుదాం" అనే సందేశాన్ని గ్రామస్థులకు అందించారు. అనంతరం సర్పంచ్ మచ్చేందర్ రెడ్డి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పురోగతిపై బీఎల్‌వోలు, బీఎల్ఏలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సర్వే 95 శాతం పూర్తయిందని అధికారులు వివరించగా, మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ సూచించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్పంచ్ నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మచ్చేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కొత్త జయమ్మ, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి వెంకటయ్య, ఆశ వర్కర్ చాపల సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు కొత్త చంద్రయ్య, బండి రాములు, వడ్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దోమ మండలంలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు




**దోమ, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, జూలై 30:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల ప్రవాస్ అభియాన్ సందర్భంగా దోమ మండల కేంద్రంతో పాటు కిష్టాపూర్, అయినాపూర్, గుండాల్ గ్రామాల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను బీజేపీ నాయకులు క్షేత్రస్థాయి లో పరిశీలించారు. బీజేపీ దోమ మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల యాదయ్య, పార్టీ బి ఎల్ ఎ-2లు సంజీవ్, హరీష్, గణేష్, శివకుమార్, శ్రీధర్ గౌడ్‌లు సంబంధిత బి ఎల్ ఓ లతో కలిసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించి అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సవరణలు చేయించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు.. ఘనాపూర్ ఆనకట్టను పరిశీలించిన ఎస్పీ




**-సెల్ఫీలు, వీడియోల కోసం ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు**

**-ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు.. పోలీసు పికెట్లు ఏర్పాటు**

**-వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,**

**మెదక్ జిల్లా బ్యూరో/ నేషనలిస్ట్ వాయిస్ / జులై 30**

భారీ వర్షాల నేపథ్యంలో ఏడుపాయలలోని ఘనాపూర్ ఆనకట్టను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, గురువారం పరిశీలించారు. ఆనకట్టలోకి వస్తున్న నీటి ప్రవాహం, నీటి మట్టం, పరిసర ప్రాంతాల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆనకట్ట పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నీటి ప్రవాహం వద్ద సెల్ఫీలు, వీడియోలు తీసేందుకు ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. పర్యాటకులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, వరద నీటిలోకి దిగడం, నీటి ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఆనకట్ట దిగువ ప్రాంతాల్లో పశువులను మేపే కాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. నీటి ప్రవాహం పెరిగిన సమయంలో పశువులను వాగులు, కాలువలు, ఇతర నీటి ప్రవాహ ప్రాంతాల వైపు తీసుకెళ్లవద్దని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి, పాపన్నపేట పీఎస్ ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఆఫీసర్స్ బి కేర్ ఫుల్...

**-అధికారులకు సెలవులు రద్దు, అత్యవసరమైతేనే సెలవులు పెట్టాలి-అదిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి**

**-అధికారులందరూ అందుబాటులో ఉండాలి -కలెక్టరేట్లో 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్ జిల్లా బ్యూరో/ నేషనలిస్ట్ వాయిస్ / జులై 30**

అదిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని, అధికారులందరూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం జిల్లా అధికారులతో నిర్వహించారు.
మండలాలవారిగా అదిక వర్షాలతో జరిగిన పరిస్థితులను స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో , స్పెషల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... అదిక వర్షాల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలందరూ అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావాలన్నారు. అధికారులందరూ అందుబాటులో ఉండాలని, అత్యవసరం ఉంటే తప్ప అధికారులు సెలవులు పెట్టొద్దన్నారు. కలెక్టరేట్లో 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకూడదనీ,అత్యవసర పరిస్థితులలో ప్రజలను రక్షించేందుకు రోప్స్, డ్రోన్స్ అందుబాటులో ఉంచు కోవాలన్నారు. అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలనీ సూచించారు.చెరువులు, కల్వర్టులు, కుంటలలో నీరు ప్రవాహం రీచ్ అయ్యే అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డులు పెట్టి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ హాస్టల్స్ అంగన్వాడి సెంటర్స్, రూఫ్ లీకేజీ ఉన్నట్ల యితే ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లలో ప్రజలకు నివాసం ఉండకుండా చర్యలు చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు దూప్ సింగ్ తండా వర్షాలు అధికమై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తే ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కలకుండా ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా సెక్రటరీలు ఎంపీవోలు సమన్వయంతో శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ,నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ నిర్వహించాలన్నారు.వర్షాలు అధికంగా కురుస్తున్నందు వల్ల విద్యుత్ ప్రమాదాల జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ ఆఫీసర్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా కృషి చేయాలన్నారు.అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాము కాటు, అంటువ్యాధుల , సీజనల్ వ్యాధుల మందులు అందుబాటులో ఉండాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సి ఈ వో ఎల్లయ్యా, జిల్లా అధికారులు,ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తాసిల్దారులు స్పెషలాఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్త

**చేగుంట జూలై 30( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్ట్ )**

సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి బుధవారం జైత్రం తండా వాసులకు వివరించారు. సర్పంచ్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది తండాలోని ఇంటింటికి తిరిగి పారిశుద్ధ్య నిర్వహణ గురించి వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల వ్యాప్తి లేకుండా చెత్త చెదారం ఇంటి చుట్టూ ఉంచకూడదని వివరించారు. వాన కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ కోసం నిత్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధా. ఆరోగ్య సిబ్బంది పద్మ, ప్రమీలతో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# కన్న కూతురిపైనే తండ్రి దారుణం..

## వికారాబాద్‌లో అత్యాచారం ఘటన

**వికారాబాద్, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, జూలై 30:**

వికారాబాద్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కన్న కూతురిపైనే తండ్రి అత్యాచారానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి తన కూతురుపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు వికారాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.



# లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో 88 మంది అనాధలకు అన్న ప్రసాదన్న వితరణ

**చేగుంట జులై 30( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ఈరోజు ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకలను పురస్కరించుకునిశివంపేట మండలం మగ్ధంపూర్ గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.బేతాని సంరక్షణ అనాధ ఆశ్రమంలోని 88 మంది అనాధలకు అన్న ప్రసాద వితరణ పండ్లుఅందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ సభ్యులు మాట్లాడుతూ "సేవే పరమ ధర్మం. మనిషి జీవితానికి నిజమైన అర్థం అతను సంపాదించిన సంపదలో కాదు, సమాజానికి అందించిన సేవల్లో ఉంది. పదవులు, బాధ్యతలు గౌరవాలు పొందడమే కాకుండా వాటిని ప్రజాసేవకు ఉపయోగించిన వారే సమాజంలో స్థిరంగా నిలిచిపోతారు" అని అన్నారు. లయన్ ఘట్టమనేని బాబురావు గారు అలాంటి సేవా తపన కలిగిన వ్యక్తిత్వం కలిగిన వారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజనకు రామచంద్రం, సెక్రెటరీ బుర్కా నాగరాజు, డి.సి స్వర్గం సిద్దాములు, సభ్యులు ఆకుల సంజీవ్, గుండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్మిక విభాగం కన్వీనర్ గా కరణం గణేష్ రవికుమార్ నియమితులైనారు

**చేగుంట జులై 30 (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ గా చేగుంట మండల కేంద్రానికి చెందిన కరణం గణేష్ రవికుమార్ ను నియమించినట్లు బీజేపీ రాష్ట్ర కార్మిక విభాగం కన్వీనర్ అందే శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అందె శ్రీనివాస్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేసి జిల్లాలో కార్మిక సమస్యలపై పోరాడి కార్మికులకు న్యాయం చేస్తానని, కార్మిక విభాగంను ప్రతి మండల కేంద్రాలలో పటిష్టం చేసి ప్రతి కార్మికునికి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకి, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు చింతల భూపాల్, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ర్యాపాకుల చంద్రశేఖర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు




# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన డా.వెన్న ఈశ్వరప్ప

**గండీడ్ ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ ) జూలై 30**



గండీడ్ మండలం, వెన్నచేడ్ గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన జ్యోషి వెంకటరమణ గారి కుటుంబంలో తీరని శోకం అలముకుంది. ఆ ఇంటికి ఆధారమైన వ్యక్తి దూరం కావడమే కాకుండా, కుటుంబంలో అండగా నిలిచే వారు ఎవరూ లేక ఆ చిన్నారి పాప అర్చన ఒంటరిగా మిగిలిపోయిన హృదయవిదారక పరిస్థితి అందరినీ కలచివేసింది. ఈ విషయం తెలుసుకున్న డా.వెన్న ఈశ్వరప్ప గారు తక్షణమే బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కష్టాల్లో మేమున్నామని కొండంత ధైర్యాన్ని నింపారు.కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా తనలోని ఉదారతను చాటుకుంటూ, బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 10,000/- ఆర్థిక సాయం అందించారు. అంతేకాకుండా, ఆ చిన్నారి అర్చన భవిష్యత్తు భారంగా మారకూడదని, ఆ పాపను ఉన్నత చదువులు చదివించే పూర్తి బాధ్యతను తాను స్వయంగా స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. "ఏ సమయములో, ఏ అవసరం వచ్చినా నాకు నేరుగా ఫోన్ చేయండి" అని స్వయంగా తన వ్యక్తిగత ఫోన్ నంబర్ ఇచ్చి ఆ పాపకు, ఆ కుటుంబానికి పితృసమానుడై అభయమిచ్చారు.ఒక నిరుపేద బాలిక జీవితానికి వెలుగునిచ్చి, ఆపదలో ఉన్న కుటుంబాన్ని గుండెలకు హత్తుకున్న డా.వెన్న ఈశ్వరప్ప గారి ఉదార మనస్సుకు, మానవతా దృక్పథానికి గ్రామ ప్రజలు, యువత హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్,మాజీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చాకలి బాలయ్య, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, భద్రేశ్వర్, మాజీ ఎంపిటిసి రేణుక దశరథ్, మండల బి జె వై ఎం అధ్యక్షులు యాదగిరి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు దొడ్డే రాములు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రఘు,గ్రామం బిజెపి వార్డు మెంబర్ కాకి ఆంజనేయులు, ఒగ్గు నరేష్,గ్రామ శక్తి కేంద్రం ఇన్చార్జులు రాములు, నరేందర్, గ్రామ బూత్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, భూకలి శీను మరియు బిజెపి నాయకులు గోపాల్, కృష్ణారెడ్డి,మఠం నాగరాజ్, వజ్రపతి, గోపాల్, మహేష్, వెంకటేష్, మహేశ్వర్, సాయి,నాగలింగం, అభినందన్, వెంకటేష్,గ్రామ మరియు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని డా.వెన్న ఈశ్వరప్ప గారి సేవా గుణాన్ని కొనియాడారు.

# రేషన్ షాపులో కేవైసీ చివరి తేదీతో ఎగబడిన జనాలు

**హైదరాబాద్,మెహిదీపట్నం, : నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపులో తెల్ల కార్డు లబ్ధిదారుల కేవైసీ చివరి తేదీ కావడంతో షాపుల వద్ద జనాలు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని రోజులుగా సివిల్ సప్లై ఆధ్వర్యంలో తెల్ల కార్డు లబ్ధిదారులకు కేవైసీ రేషన్ షాపులో చేపట్టారు. అయితే తెల్ల కార్డు లబ్ధిదారుల కేవైసీ జులై 31 తేదీ చివరి తేదీ కావడంతో లబ్ధిదారులు మాకుమ్మడిగా ఒక్కసారిగా రేషన్ షాప్ వద్ద వచ్చి పెద్ద ఎత్తున క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో లంగర్ హౌస్ ప్రశాంత్ నగర్ లో ని 589 రేషన్ షాప్ లో గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకు పెద్ద ఎత్తున లబ్ధిదారులు క్యూ కట్టారు. అయితే గత వారం పది రోజులుగా ఈ షాపు వద్ద పెద్ద ఎత్తున క్యూ కట్టడంతో ఉదయం సాయంత్రం కేవైసీ నిర్వహించారు. అయితే కొన్ని రేషన్ షాపుల వద్ద కేవైసీ నిర్వహించకపోవడంతో ప్రశాంత్ నగర్ లోని రేషన్ షాప్ వద్ద జనాలతో కిటకిటలాడింది. ఈ క్రమంలో రహదారిలో కొంత వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. అయితే కేవైసీ కోసం మరో నెల రోజుల పాటు సమయం కేటాయించాలని తెల్ల కార్డు లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# శ్రవణ నక్షత్రం సందర్బంగా స్వర్ణగిరి క్షేత్రంలో భక్తులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షిణ చేశారు

**స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గురువారం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ.**

**అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం.**

**స్వామి వారి జన్మ నక్షత్రం అయినా శ్రావణ నక్షత్రం సందర్భంగా రథోత్సవ సేవ.**

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 30**





యాదాద్రి భువనగిరి జిల్లా సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు.ఉదయం 5:45 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి శ్రద్ధాభక్తులతో తీసుకువచ్చారు.ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 6:30 కు శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి క్షేత్రంలో భక్తులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షిణ చేశారు.ముందుగా కొండ కింద ఉన్న శ్రీ వారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం గోవింద నామ స్మరణ చేస్తూ గిరి ప్రదక్షిణ గావించారు. గిరి ప్రదక్షిణ చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు మంచి నీరు మజ్జిగ అందించి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి,వేయి నామాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం. స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది.అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని,లడ్డు,వడ,తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3,000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం అయినా శ్రావణ నక్షత్రం సందర్భంగా గురువారం సాయంత్రం 6:30 కి స్వామివారి రథోత్సవ సేవ ఆదిమధ్యాంత రహితుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో రథం పై శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి రథోత్సవ సేవను ఘనంగా నిర్వహించారు

# కుటుంబాన్ని పరామర్శించి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 30**

కొత్తగూడెం నియోజకవర్గం సుజాత నగర్ చెందిన చింతలపూడిశేఖర్ అన్న తమ్ముడు చింతలపూడి యుగంధర్ అకాల మరణం చెందడం జరిగినది కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కమిషన్ సభ్యులు రాశీరెడ్డి గోపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాశీరెడ్డి జగన్నాథరెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ గింజల నర్సిరెడ్డి. మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యమయ్య ఉపాధ్యక్షులు గోపి రెడ్డి మార్కెట్ డైరెక్టర్ బౌసింగ్ వీరందరూ కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి చింతలపూడి యుగేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు



# అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటంతో వచ్చిన 23 కోట్ల నిధులతో ప్రారంభమైన పాలిటెక్నిక్ భవనాల పనులను పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

**- అలాగే రాజభవన పనులు కూడా త్వరగా చేపట్టాలని డిమాండ్ చేసిన అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్**

**పెబ్బేరు జులై30 నేషనలిస్ట్ వాయిస్**

భవన నిధుల మంజూరు కోసం పాటుపడ్డ పాలకులకు ధన్యవాదాలు తెలిపిన అఖిల పక్ష ఐక్యవేదిక.ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, రాజ భవనం శిథిలావస్థకు చేరిందని గత ప్రభుత్వంలో పోరాటం చేసి అప్పటి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ గారిని కలిసి విన్నవించుకుంటే ఆ సిఫార్సు తో 23 కోట్ల నిధులకు అంగీకారం తెలుపడం తో వచ్చిన నిధులు పనులు జరగకుంటే మళ్లీ పోరాటం చేసి సాధించుకున్న పనులు ఇప్పుడు మొదలయ్యాయి. నిధులు తేవడానికి కష్టపడ్డ ప్రతి నాయకునికి ధన్యవాదాలు తెలుపుతూ, పాలిటెక్నిక్ కళాశాల కొత్త భవనం పై అంతస్తులు, వాటి వెనుక హాస్టల్ బిల్డింగులు పరిశీలించడం జరిగింది. పనులు నాణ్యవంతంగా జరపాలనికాంట్రాక్టర్కువిజ్ఞప్తిచేస్తున్నామని,- కానీ రాజప్రసాదం పనులు ఇంకా మొదలుకాకపోవడంతో అది శిథిలావస్థలో ఉన్నదనీ, కనుక వెంటనే వాటి పనులు మొదలు పెట్టాలని స్థానిక కలెక్టర్ గారికి, ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేస్తున్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ బీఎస్పీ నాయకులు మైబూస్ లోక్సత్తా నాయకులు రాజ్ కుమార్ బిజెపి నాయకులు రవి, రామస్వామి, శివకుమార్, చంద్రశేఖర్, సూర్య నాయక్, జయరాములు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ BLA 2 లకు ఘన సన్మానం

**పెబ్బేరు జులై30 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ఎన్నికల కమిషన్ చేపడుతున్న సార్ ప్రక్రియలో భాగంగా 85% ఓట్లను డిజిటలైజేషన్ చేయడంలో దీూా లకు మరియు అధికార యంత్రంగానికి వారధిగా ఉంటూ ప్రతి ఓటర్ను నిశితంగా పరిశీలించి పూర్తిగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నియమించిన దీూా 2 లను వారి సేవలను గుర్తిస్తూ ఈరోజు పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. మిగిలిన 15% కూడా డిజిటలైజేషన్ చేయడానికి పూర్తిగా సహకరించాలని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు తాటికొండ కృష, భాగ్యలక్ష్మి శివ, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్ పట్టణ 14 బూతులకు చెందిన దీూా 2 నరసింహ, శివసాయి, వెంకట్రాములు, కురుమూర్తి, జాంగిర్, షకిల్ రాములుయాదవ్, వినయ్, సత్యనారాయణ, సునీల్ రెడ్డి ఉత్తంకుమార్, మహేష్, ౦.రాములు, ధూపం రంగస్వామి, గోనెల రాజు, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి డైరెక్టర్ రామన్ గౌడ్, పట్టణ నాయకులు భాను ప్రకాశ్ రెడ్డి రణధీర్ రెడ్డి, మోతె లక్ష్మీకాంత్ మాలపల్లి రంగా తదితరులు పాల్గొనడం జరిగినది.



# చండూరు మున్సిపాలిటీలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**మున్సిపల్ చైర్మన్ : డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జూలై 30**



వర్షాకాలం నేపథ్యంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ మల్లేశం, మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పట్టణంలోని ప్రధాన రహదారులు,కాలనీలు, మురుగు కాలువలు,నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసి,దోమల నివారణ కోసం ఫాగింగ్, యాంటీ లార్వా మందుల పిచికారీ నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలను ఏర్పాటు చేశారు.చండూరు మున్సిపాలిటీ ప్రజారోగ్య సేవలు, పారిశుద్ధ్య చర్యలు కొనసాగిస్తున్నట్లు మున్సిపాలిటీ అధికారులు తెలిపారు.

# కారు ప్రమాద లో ఒకరి మృతికి కారణమైన నేరస్తునికి జైలు శిక్ష

**ధర్మారం -నేషనలిస్ట్ వాయిస్ జూలై 30**

ధర్మారం మండలంలోని ఎర్రగుంటపల్లి లో తేదీ 02.05.2020 రోజున జరిగిన రోడ్డు ఆక్సిడెంట్ లో ఒక్క రి మృతికి కారణమైన నేరస్తుడు గంగుల రవీందర్ పైడిపల్లి గ్రామస్తుడు అను వారి పై అప్పటి ఎస్సై కె.ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ వేశారు.. ఇట్టి కేసు లో గురు వారం రోజున గౌరవ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ( జీఖీజవీ) నంది మేడారం గారు, సాక్షులను విచారించి నేరస్తుడు అయినా గంగుల రవీందర్ కు రెండు సంవత్సరాల జైలు శిక్ష & 5000/- ఫైన్ మరియు మోటార్ వెహికిల్ చట్టం కింద మూడు నెలల జైలు, 2000 రూపాయల ఫైన్ విధించడం జరిగింది. ఇట్టి కేసులో పోలీస్ వారి తరపున వాదనలు వినిపించిన ూూ శ్రీ రాకేష్ సార్, మరియు సాక్షులను సరైన సమయంలో ప్రవేశ పెట్టిన కోర్టు విధుల కానిస్టేబుల్ సంతోష్ లను జడ్జి గారు అభినందించడం జరిగిందని ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# గ్రామంలోనీ సమస్యలను వెంటనే స్పందించిన సర్పంచ్ రమాదేవి రాజా

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 30**



గురువారంరఘునాథపాలెంమండలం వేపకుంట్ల గ్రామ సర్పంచ్ రమాదేవి రాజా గ్రామంలో వీధి దీపాలను వెలగట్లేదని గ్రామ ప్రజలు చెప్పగానే వెంటనే స్పందించి వీధి దీపాలను అమర్చటం జరిగింది అలాగేగ్రామంలో ఉన్నట్టి సమస్యలు వెంటనే స్పందించి సర్పంచ్ గ్రామంలో ఉన్నటువంటి సమస్యను వెంటనే స్పందించి తీర్చిన ఏకైక వ్యక్తి గ్రామ సర్పంచి గ్రామంలో ఏ సమస్యన్న చెప్పండి అని వెంటనే సమస్య గ్రామ ప్రజలకు తీరుస్తానని గ్రామ సర్పంచ్ చెప్పారు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామ మాజీ సర్పంచ్ దారా శ్యాంసుందర్ గ్రామస్తులు

# కాంగ్రెస్ అహంకార గద్దె కూలడం ఖాయం

- మాజీ మంత్రి పువ్వాడకు వస్తున్న ప్రజాదరణ తట్టుకోలేక కాంగ్రెస్ కుట్రలు - ఖమ్మం బీఆర్ఎస్ నేతలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 30**

ఖమ్మంలో కూల్చివేతలే మంత్రి తుమ్మల ఎజెండా బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఆ అహంకార గద్దె కూలడం ఖాయమని ఖమ్మం బీఆర్ఎస్ నేతలు అన్నారు. ఖమ్మం నగరంలోని 8వ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోద్బలంతో బీఆర్ఎస్ జెండా గద్దెను కూల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలించి నిరసన తెలిపారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రి తుమ్మల అనుయాయులు కుట్రలు పన్నుతున్నారని సామాన్య ప్రజానీకంలో పువ్వాడపై ఉన్న చెక్కుచెదరని అభిమానాన్ని చూసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసహనానికి గురవుతున్నారని, అందుకే ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలకు ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ జెండా గద్దెలను కూల్చేయాలంటూ చేసిన వ్యాఖ్యలను మంత్రి తుమ్మల అనుసరిస్తూ బీఆర్ఎస్ జెండా గద్దెను కూల్చివేశారని, మాజీ మంత్రి పువ్వాడ పై రాజకీయ కక్షతో ఇటువంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఖమ్మంలో కూల్చివేతలు చేయడమే మంత్రి తుమ్మల ఎజెండాగా పెట్టుకున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ అనేది జెండా గద్దెలు కూల్చితే అంతమైపోయే పార్టీ కాదని, పువ్వాడ పై అభిమానం పార్టీపై విశ్వాసం ఖమ్మం ప్రజల గుండెల్లో ఉందని స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలతో పువ్వాడ నాయకత్వాన్ని బీఆర్ఎస్ పార్టీని బలహీనపరచాలని భావించడం కాంగ్రెస్ నాయకుల రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు.ఖమ్మం నగరంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షంపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఈ దురాగతాలను ఎదుర్కొని ముందుకు సాగుతామని ప్రజల తీర్పే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం



చెబుతుందని, అధికార మదంతో వ్యవహరిస్తున్న నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, బత్తుల మురళి, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, దేవభక్తుని కిశోర్ బాబు, గొల్లపూడి రాంప్రసాద్, సురేశ్ నాయక్, వీరేందర్ గౌడ్ , షకీనా, మాటేటి కిరణ్, ఉస్మాన్, వేగినాటి మధు, భూక్యా ఆశోక్, సద్దాం, దినేష్, సతీష్, రమేశ్, కొమరయ్య, మల్లష్, వెంకన్న, గాంధీ, మందనపు నరేష్, రమేశ్, ఉపేందర్, వెంకట్, ప్రవీణ్, రాజ్కలక్ష్మీ, బిక్ష్యం తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కళాకారుల బోనాల జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

- ఆగస్టు 5న బోనాల ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలకు ఘన ఏర్పాట్లు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ కళాకారుల ఆధ్వర్యంలో ఆగస్టు 5వ తేదీన నిర్వహించనున్న కరీంనగర్ కళాకారుల బోనాల జాతరలి పోస్టర్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఆగస్టు 5న ఉదయం 9 గంటలకు గీతాభవన్, తెలంగాణ చౌక్ నుంచి బోనాల ర్యాలీ ప్రారంభమై కోతిరంపూర్ పోచమ్మ ఆలయం వరకు కొనసాగుతుందని, అక్కడ అమ్మవారికి బోనాలను సమర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు (ఆటపాట) నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేయాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోగుల ప్రసాద్, బాబు గౌరవేణి, సంతోష్ తమ్మిశెట్టి, అభినవ్ కొత్తకొండ, తిప్పబత్తిని రవి, చిలివేరి శ్రీకాంత్, యతిరాజు, దేవరాయ శ్రీనివాస్, దాసం అజయ్, సంద స్వప్న, గాజుల ప్రీతి తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో ఎన్సీపీఎన్డీఏ కూటమి (ఎన్సిపి) తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఘనంగా ప్రారంభించిన - మద్దిశెట్టి సామేలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్, జూలై 30:**

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సిపి) ఎన్డీఏ కూటమి (ఎన్ వై సి) తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని నేడు మధ్యాహ్నం 12:20 గంటలకు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఘనంగా ప్రారంభించారు.పార్టీ రాష్ట్ర సలహాదారు రాజులపాటి ఐలయ్య , మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, సీనియర్ ఆదివాసీ నాయకులు పొణక రామదాసు సంయుక్తంగా కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. మద్దిశెట్టి సామేలు.మాట్లాడుతూ, తెలంగాణలో పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. యువతకు, మహిళలకు, రైతులకు మరియు వెనుకబడిన వర్గాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి వరంగల్, మహబూబాబాద్, జనగామ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

పలగాని శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఊకె ఎంకన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కిన్నెర రామకృష్ణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సురేష్ సీతారాములు ఇల్లందు అసెంబ్లీ ఇన్‌చార్జ్ కారం చంద్రయ్య పినపాక అసెంబ్లీ




ఇన్‌చార్జ్‌కారం కలిపి పుట్టబంతి హరిబాబు ఖమ్మం జిల్లా అధ్యక్షులుఈదుల రవి ఖమ్మం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బిర్రు సామేలు – జనగామ జిల్లా ఇన్‌చార్జ్ గరిడేపల్లి రవి వైరా సయ్యద్ ఖమ్రుద్దీన్ ఖాద్రి అన్నపురెడ్డిపల్లి మండలం పెద్దగౌండ్ల పుల్లారావు అన్నపురెడ్డిపల్లి శ్రీమతి కొరసా కళావతి దమ్మపేట మండలంఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం తెలంగాణలో పార్టీ విస్తరణకు కొత్త ఊపునిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.డా. మద్దిశెట్టి సామేలుజాతీయ కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ (ఎన్సిపి) ఎన్డీ ఏ కూటమి (ఎన్ వై సి)

# కల్వకుర్తి నియోజకవర్గంలో ఆపరేషన్ ముస్కాన్-12 లో జులై ఒకటో తేదీ నుండి 15 మంది బాల కార్మికుల విముక్తి

- ఆపరేషన్ ముస్కాన్ ఎస్ఐ వి వజ్రం

**నాగర్ కర్నూల్, జులై 30 నేషనలిస్ట్ వాయిస్**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలలపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆపరేషన్ ముస్కాన్ -12 లో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం లో ఆపరేషన్ ముస్కాన్ ఎస్ఐ వి వజ్రం ఆధ్వర్యంలో నియోజకవర్గం వివిధ షాపులలో పనిచేస్తున్న మైనర్ పిల్లలను విముక్తి కల్పించి వారికి కౌన్సిల్కు నిర్వహించి నాగర్ కర్నూల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కి హాజరు పరిచి యజమానులకు కార్మిక శాఖ నుండి యజమానులకు జరిమానా విధించడం జరిగింది.18 సంవత్సరాలు పిల్లలందరూ పాఠశాలలు ఉండాలి తప్ప, బడిబయట ఉండకుండా ఏ ఇతర పనులలో ఉండరాదనీ సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న బాల కార్మికుల బైక్ మెకానిక్. ట్రాక్టర్ మెకానిక్. వెల్డింగ్ షాప్. వస్త్ర దుకాణాలలో. ఇటుకల తయారీ బిక్స్, తదితర రంగాలలో పనిచేస్తున్న15 మంది పిల్లలను విముక్తి కల్పించడం జరిగింది. రాబోయే రోజుల్లో కూడా ఇక్కడ కూడా పిల్లలు పనిచేయకుండా పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అల్తాఫ్. జూనియర్ అసిస్టెంట్ సప్తగిరి. హెడ్ కానిస్టేబుల్ రమణ. పిసిలు బాలు, శేఖర్, మహిళ కానిస్టేబుల్ ఝాన్సీ, డిసిపియు మధుబాబు. చైల్డ్ హెల్ప్ లైన్1098 కేస్ వర్కర్ ప్రమీల. మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి - మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య

**సుల్తానాబాద్ జులై-30 నేషనలిస్ట్ వాయిస్**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ గర్రెపల్లిలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని స్టీల్ ప్లేట్లను తీసుకువచ్చి భోజనం చేయడానికి వినియోగించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు అని పేర్కొన్న ఆయన, ఉపాధ్యాయులు ఆచరించే మంచి అలవాట్లను విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజం అనుసరిస్తారన్నారు. అందువల్ల పర్యావరణ పరిరక్షణలో ఉపాధ్యాయులు ముందుండి ఆదర్శంగా నిలవాలని, ప్లాస్టిక్‌కు బదులుగా పునర్వినియోగ వస్తువులను వినియోగిస్తూ పర్యావరణ హిత జీవన విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని, చిన్న చిన్న మార్పులే భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలవని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..




# కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరి పై బీజేవైఎం నిరసన

- ఎన్నికల సందర్భంగా ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో కాంగ్రెస్ మాయమాటలు చెప్పింది.
- నిరుద్యోగ భృతి అటకెక్కించింది...
తూతూ మంత్రంగా నోటిఫికేషన్లు విడుదల చేస్తుంది...
- ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని బీజేవైఎం నేతలు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి, సంగ నరేష్ ల డిమాండ్...

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే నోటిఫికేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ పాల్గొని ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. నిరుద్యోగ భృతిని రెండున్నర ఇలా ఇవ్వకుండా నిరుద్యోగ సమాజాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, మెగా డీఎస్సీ ఇస్తామని నమ్మించి,నేడు ప్రకటించిన పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ అంశంలో కూడా నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. నిరుద్యోగుల ఆశలను కాంగ్రెస్ వమ్ము చేసిందని , తూ తూ మంత్రంగా నోటిఫికేషన్లు విడుదల చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటమడుతుందని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి నిరుద్యోగికి న్యాయం జరిగేలా వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగుల ఆశలతో ఆడుకుంటున్న ప్రభుత్వ వైఖరి మారకపోతే, రాబోయే రోజుల్లో యువతను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి,నక్క ప్రమోద్,గుర్రం వెంకటేష్ గౌడ్,చిక్కుల కిరణ్,గడ్డం అరుణ్,మణిదీప్, రాహుల్ రెడ్డి,జాగిరి రాజేందర్ లతోపాటు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




# ఇస్నాపూర్: లక్డారం గ్రామంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

- అభివృద్ధి, మౌలిక సదుపాయాల దిశలో చర్చలు
- మున్సిపల్ చైర్‌పర్సన్ : మోటే సుమలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో

**పాటన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారం గ్రామంలో ప్రస్తుత మున్సిపల్ అధికారులు సమగ్రంగా ఏర్పాటుచేసిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రధానంగా పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల పనుల పురోగతి, ప్రజలకు ఉన్న సమస్యల పరిష్కార మార్గాలపై వ్యవహారాత్మక చర్చలకు ఫోకస్ ఉండిపోయింది. చైర్‌పర్సన్ ప్రసంగం:ఇస్నాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మోటే సుమలత శ్రీకాంత్ ముఖ్య అతిథిగా, మున్సిపల్ కమిషనర్ హాజరై అభివృద్ధి కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామస్థానం అభివృద్ధి పనుల వేగవంతతకు అధికారులకు జాగ్రత్తగా పర్యవేక్షణ చేయమని సూచించారు.పాత రోడ్డుల మార్మం, డ్రెనేజి పరిశుభ్రత, వీధి లైటింగ్ పనుల ఆలస్యాలపై కౌన్సిల్ గాఢ చర్చ నిర్వహించింది; తక్షణ చర్యల సూచనలు విడుదలయ్యాయి.నీటి సరఫరా: నీటి సమస్యలు మరియు నీటి ట్యాంక్‌ల మరమ్మతులపై ప్రత్యేక నివేదిక పంచబడింది; సరఫరా సూచనలు త్వరితగతిన అమలుకు త్వరలో ఫంక్షన్ చేసే దిశగా నిర్ణయాలు తీసుకోబడ్డాయి.చెత్త నిర్వహణ: కఠినంగా వేరియబుల్ చెత్త వసూలు, సేకరణ సమయాల్లో మార్పు, పరికరాల కొరతను తీర్చడంపై పట్టణ ఆరోగ్య విభాగానికి సూచనలు అందజేసారు.

**వార్డ్ సమస్యలు:**

వివిధ వార్డుల కౌన్సిలర్లు తమ-తమ ప్రాంతాల సమస్యలు ప్రతిపాదించారు అభివృద్ధి పనుల పురోగతిని మంత్లీగా అప్‌డేట్ చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు మున్సిపాల్ అధికారులు తెలిపారు; ప్రతి వార్డుకు కౌన్సిల్ ఆధ్వర్యంలో ఒక తక్షణ కార్యక్రమము ప్రణాళిక రూపొందించి ఆమోదించబడింది.ప్రతిపాదనలు మరియు ఆదేశాలు తక్షణ చర్యలుగా డ్రెయిన్ క్లీరెన్స్, బోరు కుండుల శుద్ధి, వీధి లైటింగ్ అధిక ప్రాధాన్యతగా ప్రవేశపెట్టడం.నీటి ట్యాంక్‌లకు తాత్కాలిక పర్యవేక్షణ బృందాల నియామకం, పొడుగు సమస్యలకు శాశ్వత పరిష్కారాలపై రూపకల్పన.చెత్త సేకరణలో సమయపాలన, గడువుపరిమితి అమలు; రీసైక్లింగ్ అవకాశాలపై అధ్యయనం.కొన్ని వార్డులలో మునుపటి వాగ్దానాల అమలు ఆలస్యమై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు



సమావేశంలో చిరాకులు వెలుగుచూసాయి.మోటే సుమలత ప్రశ్నించిన సందర్భాల్లో నిర్వాహకులను వేగంగా నివేదనలు ఇవ్వమని సూచించారు.

# గుడ్ మార్నింగ్ పుల్లెంల

పేదల గుడిసెల పరిశీలన, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఆరా

పుల్లెంల గ్రామ పరిధిలో రోడ్డు వెడల్పు నిర్మాణం ప్రదేశం పరిశీలన

నిర్మాణంలో ఉన్న అంగన్వాడి,ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం,కమ్యూనిటీ హాల్ ల పరిశీలన

గ్రామాన్ని అనుసంధా నించే రహదారులు, అంతర్గత రోడ్ల డ్రైనేజీ అభివృద్ధి పై హామీ

ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజల సౌకర్యార్థం నిర్మించే భవనాలకు భూమిని కేటాయించాలని దేవదాయ కమిషనర్ కి ఫోను

సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారాల హామీలిస్తూ పల్లెల్లోని గల్లీల్లో మార్నింగ్ వాక్ లో..

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జులై 30**

మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం, పుల్లెంల గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తూ వీధులన్నీ తిరుగుతూ సమస్యలను పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఇడికుడ గ్రామం నుండి తెరటిపల్లి గ్రామం వరకు రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో పుల్లెంల గ్రామం పరిధిలో జరగాల్సిన రోడ్డు వెడల్పు పనుల ప్రదేశాన్ని పరిశీలించారు.. రోడ్డు వెడల్పులో గ్రామ పరిధిలో ఎన్ని గృహాలు పాక్షికంగా పోతున్నాయి ఎన్ని గృహాలు పూర్తిగా పోతున్నాయి అనే విషయాలపై ఆరా తీశారు... అనంతరం నిర్మాణంలో ఉన్న అంగన్వాడి భవనాన్ని,ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్ర భవనాన్ని, గ్రామపంచాయతీ భవనాన్ని,కమ్యూనిటీ హాల్ ను పరిశీలించారు... వాటి నిర్మాణం పూర్తి అవ్వడానికి కావలసిన అంచనాలు రూపొందించాలని వ్యక్తిగత సిబ్బందికి ఆదేశించారు... వివిధ గ్రామాలతో పుల్లెంల గ్రామాన్ని అనుసంధా నించే రహదారుల మంజూరు టెండర్ల విషయంపై చర్చించారు.

**నిరుపేదల గుడిసెల సందర్శన :**

గ్రామంలో గుడిసెలు ఉన్న నిరుపేదల ఇంటికి వెళ్లి వారి జీవనస్థితిని పరిశీలించి ఇందిరమ్మ గృహాల మంజూరు తదితర అంశాలపై స్థానిక నాయకులతో పాటు మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిజమైన నిరుపేదలై ఉండి కొన్ని సాంకేతిక సమస్యల వల్ల మంజూరు నిలిచిపోయిన వారిని గుర్తించి జాబితా రూపొందించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు..

**ప్రజల సౌకర్యార్థం భూములు కేటాయించాలని దేవాదాయ కమిషనర్ కి ఫోన్ :**

పుల్లెంల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఇరుకుగా ఉన్న తరగతి గదులలో విద్యార్థుల బోధన కష్టంగా ఉంటుందని విశాలమైన ఆటస్థలం తో పాటు నూతన పాఠశాల భవన నిర్మాణానికి కావలసిన భూమిని చూడాలని స్థానిక నాయకులకు చెప్పడంతో గ్రామంలో 26 ఎకరాల దేవాదాయ శాఖ భూమి ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు కి ఫోన్ చేసి మునుగోడు నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే భవనాలు, పాఠశాలలు నిర్మించడానికి దేవాదాయ శాఖ భూమిని కేటాయించాలని కోరారు.పుల్లెంల గ్రామంలో వీధులని తిరుగుతూ గ్రామానికి కావలసిన అభివృద్ధి





పనులను తన దృష్టికి తీసుకురావాలని స్థానిక నాయకులను ఆదేశించారు.ఈ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర్ రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,పుల్లెంల గ్రామ సర్పంచ్ ముక్కామల వెంకన్న,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్దన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి కావాలి ఆంజనేయులు తో పాటు వివిధ శాఖల మండలాధికారులు, గ్రామాధికారులు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం!

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో సేవలే ధ్యేయంగా!
- వానలో తడుస్తూనే వార్డు సమస్యలపై దృష్టి!
- శిథిలావస్థ ఇళ్లలో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలి!!
- కౌన్సిలర్ సిద్ధ తిరుపతి

**సుల్తానాబాద్, జూలై-30 నేషనలిస్ట్ వాయిస్**





గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పదమూడవ వార్డులో అప్రమత్త చర్యలు చేపట్టారు. స్థానిక కౌన్సిలర్ సిద్ధ తిరుపతి, వార్డు అధికారి తిరుపతి, మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డులో విస్తృతంగా పర్యటించి శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి పరిశీలించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సిద్ధ తిరుపతి మాట్లాడుతూ, వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావడంలో జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. పాత భవనాలు, బలహీనమైన గోడలు, ప్రమాదకరంగా ఉన్న నిర్మాణాల సమీపంలో ఎవరూ ఉండవద్దని హెచ్చరించారు.వర్షాల కారణంగా నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎక్కడైనా చెట్లు కూలిపోవడం, ఇళ్లు దెబ్బతినడం, నీటి నిల్వలు ఏర్పడడం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి సమాచారం అందిన వెంటనే సమస్యల పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, వర్షాలు పూర్తిగా తగ్గే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు వేగోళం కర్ణాకర్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువుల సంరక్షణపై రైతులకు అవగాహన

- జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శ్రీ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్, జులై 30 నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శ్రీ హేమంత్ కేశవ్ పాటిల్, ఐఏఎస్ సమక్షంలో, సీడ్స్ డైరీ ఫాం భాగస్వామ్యంతో పాడి పశువుల సంరక్షణ, నాణ్యమైన పాల ఉత్పత్తి మరియు ఎల్‌నినో ప్రభావంతో పశుసంవర్ధక రంగంలో ఎదురయ్యే సమస్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పశువులకు సమతుల్య దాణా, పచ్చిమేత, ఎండుమేత, ఖనిజ లవణాలు, పరిశుభ్రమైన తాగునీరు అందించడం ద్వారా ఆరోగ్యంతో పాటు పాల ఉత్పత్తి, పాల నాణ్యతను మెరుగుపరచవచ్చని వివరించారు. ఎల్‌నినో పరిస్థితుల్లో ఏర్పడే పశుగ్రాస, నీటి కొరత మరియు వేడి ఒత్తిడిని ఎదుర్కొనేందుకు సైలేజ్, హే తయారీ, పశుగ్రాస నిల్వ, నీడనీటి నిర్వహణ వంటి చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శ్రీ హేమంత్ కేశవ్ పాటిల్, ఐఏఎస్ పశుసంవర్ధక శాఖ విశ్రాంత డైరెక్టర్ శ్రీ లక్ష్మారెడ్డి శ్రీ ప్రతారెడ్డి , విశ్రాంత డా. అనిల్ ,జిల్లా పశువైద్యాధికారి డా. జ్ఞానశేఖర్ డైరీ ఫార్ సీఈఓ డా. ఇందుకూరి కిషోర్, తెల్కపల్లి డా. డి. మధు, బల్మూర్ డా. డి. అనిల్ పాల్గొన్నారు. అలాగే పారా సిబ్బంది అస్లాం, నూర్జహాన్, సల్మా సుల్తానా, సుల్తాన్ ఓఎస్ డెయిరీ ఫార్మ్ మేనేజర్ మహేందర్ , బీఎం ఇన్‌చార్జ్ ఆంజనేయులు గారు తదితరులు పాల్గొన్నారు




# వర్షాలతో ప్రమాదకరంగా మారిన, పాత ఇండ్లలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

**సుల్తానాబాద్ జులై-30 నేషనలిస్ట్ వాయిస్**

ఇటీవల భారీగా కురిసిన వర్షాల కారణంగా మూడవ వార్డులోని పెంకుటిళ్లు, పాత ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.ఈ నేపథ్యంలో వార్డు అధికారి, వార్డు కౌన్సిలర్ కలిసి ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే అలాంటి ఇళ్లను తాత్కాలికంగా ఖాళీ చేయాలని సూచించారు.ఎక్కడైనా ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉందని గమనించినా, లేదా ప్రమాదకర పరిస్థితులు కనిపించినా వెంటనే వార్డు అధికారి లేదా వార్డు కౌన్సిలర్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ప్రజల ప్రాణ భద్రతే మా ప్రాధాన్యత అని వార్డు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో ప్రమాదాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవచ్చని విజ్ఞప్తి చేశారు...



# చిల్డ్రన్స్ హోమ్‌ను సందర్శించిన సందర్శన, పిల్లల భద్రత,పౌష్టికాహారం పై శ్రద్ధ వహించాలి

- మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత

**సుల్తానాబాద్, జూలై-30 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని మార్కండేయ కాలనీలో చిల్డ్రన్స్ హోమ్‌ను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత గురువారం సందర్శించారు. ఇటీవల చిల్డ్రన్స్ హోమ్ నుంచి ఇద్దరు బాలికలు పారిపోయిన ఘటనపై అక్కడి ఇన్‌చార్జ్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.పారిపోయిన బాలికలను నల్లగొండ జిల్లాలో పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు ఆమెకు వివరించారు.ఈ సందర్భంగా చిల్డ్రన్స్ హోమ్‌లో పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూను పుష్పలత పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. అలాగే బాలబాలికల ఆరోగ్యం, విద్య, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, వారి సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# మన ఓటు.. మన హక్కు ఎమ్మెల్యే జిఎంఆర్

బల్దియా పరిధిలో పటాన్చెరును ప్రథమ స్థానంలో నిలుపుదాం

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్ :**

కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముగియడానికి మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉందని.. ఎస్ఐఆర్ లో తమ ఓటు వివరాలు నమోదు చేయించుకుని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ లో పాల్గొని..పూర్తి వివరాలు అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని.. ప్రతి ఓటుకు దేశం, రాష్ట్రం, నియోజకవర్గ అభివృద్ధి నిర్ణయించే శక్తి ఉంటుందని అన్నారు.గురువారం ఉదయం పటాన్చెరు పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నియోజకవర్గస్థాయి ముస్లింలు, క్రిస్టియన్లు, మిల్లర్స్, సెంట్రింగ్ అసోసియేషన్ సభ్యులకు ఎస్ ఐ ఆర్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 రోజులుగా ఎస్ఐఆర్ అంశంపై నియోజకవర్గ వ్యాప్తంగా సమావేశాలు, సదస్సులతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జూలై 30వ తేదీ ఉదయం 10:00 గంటల వరకు నియోజకవర్గం వ్యాప్తంగా 63.27 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. బి ఎల్ వోల ద్వారా దరఖాస్తులు స్వీకరించి.. తిరిగి ఇవ్వకుండా ఉన్న ప్రతి ఓటరు వెంటనే వాటిని సమర్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన బలమైన ఆయుధం ఓటు హక్కు అని.. దీనిని నిర్లక్ష్యం చేయడం అంటే మన బంగారు భవిష్యత్తును చీకటిమయం చేసుకోవడమేనని అన్నారు.పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఓటు అత్యంత కీలకమని.. స్థానికంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని.. నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు.మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ప్రార్థన స్థలాలలో రాబోయే నాలుగు రోజులపాటు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మత, కుల సంఘాల పెద్దలు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు నేలమట్టమైన లక్ష్మీ భవాని రైస్ మిల్ రేకుల షెడ్లు

- దాదాపు 20 లక్షల ఆస్తి నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి

**సుల్తానాబాద్ జులై-30 నేషనలిస్ట్ వాయిస్**

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లి శివారులో లక్ష్మీ భవాని రైస్ మిల్‌లో గురువారం ఉదయం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. వర్షాల ప్రభావానికి రైస్ మిల్‌లోని రేకుల షెడ్లు ఒక్కసారిగా కూలిపోవడంతో మిల్లుకు భారీ ఆస్తి నష్టం సంభవించింది.రైస్ మిల్ యజమాని తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన రేకుల షెడ్లతో పాటు అందులో నిల్వ ఉంచిన వడ్లు, బియ్యం, బార్దానా గోనె సంచులు, ఇతర ధాన్యం పూర్తిగా వర్షపు నీటిలో తడిసి వినియోగానికి పనికిరాని పరిస్థితికి చేరుకున్నాయి. షెడ్లు ధ్వంసం కావడంతో యంత్రాలకు కూడా కొంత మేర నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు.ఈ ఘటనలో దాదాపు ఇరవై లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు రైస్ మిల్ యాజమాన్యం అంచనా వేస్తోంది. భారీ వర్షాల కారణంగా జరిగిన ఈ నష్టంతో రైస్ మిల్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించాయని, దీంతో కార్మికుల ఉపాధిపైనా ప్రభావం పడిందని యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేసింది.విషయం తెలుసుకున్న స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే సంఘటన స్థలాన్ని సందర్శించి నష్టం అంచనా వేయాలని, బాధిత రైస్ మిల్‌కు ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందించాలని లక్ష్మీ భవాని రైస్ మిల్ యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. ప్రకృతి విపత్తు కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరింది..



# దత్తారం గ్రామంలో సమస్యల పరిష్కారానికి గ్రామసభ - గ్రామ సర్పంచ్ మస్తాన్

**నాగర్ కర్నూల్ నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండలంలోని దత్తారం గ్రామపంచాయతీ లో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో సర్పంచ్ మస్తాన్ మరియు గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ పాల్గొని రైతులను ఉద్దేశించి పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జలసిరి కార్యక్రమంఎల్‌నినో వాతావరణ పరిస్థితులు మరియు వాటి ప్రభావం వ్యవసాయంపై ఎలా ఉంటుందనే విషయాలను వివరించారు. వర్షపాతం అనిశ్చితంగా ఉండే పరిస్థితుల్లో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.అలాగే, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు అయిన కంది, పెసర, మినుము, నువ్వులు, ఆముదం తదితర పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు సూచించారు. అదేవిధంగా, గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన నిగ్రాణి సమితి యొక్క పాత్ర, విధులు గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా కార్యక్రమాలు నిర్వహించడం, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాల్లో నిగ్రాణి సమితి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య. వార్డు సభ్యులు రాములు. తోపాటు గ్రామస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్-12లో మరో కేసు

## కొత్తగట్టు కేవీకే గ్రానైట్స్‌లో మైనర్లతో ప్రమాదకర పనులు..

## పరిశ్రమ యాజమాన్యంపై పోలీసు కేసు నమోదు

**శంకరపట్నం, జూలై 30 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న 'ఆపరేషన్ ముస్కాన్-12' ప్రత్యేక తనిఖీల్లో భాగంగా శంకరపట్నం మండలం కొత్తగట్టులోని కేవీకే (ఖఎఖ) గ్రానైట్స్ పరిశ్రమలో మైనర్లతో ప్రమాదకర పనులు చేయిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై సంబంధిత గ్రానైట్ పరిశ్రమ యాజమాన్యం, బాధ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తనిఖీల్లో భాగంగా హుజూరాబాద్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చక్రధర్‌రెడ్డి ఆధ్వర్యంలోని బృందం కొత్తగట్టులోని కేవీకే గ్రానైట్స్ పరిశ్రమను ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా అక్కడ ముగ్గురు మైనర్లతో స్టోన్ కటింగ్, డ్రిల్లింగ్ వంటి ప్రమాదకర పనులు చేయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ పనులు బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టంతో పాటు ఇతర కార్మిక నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. తనిఖీల అనంతరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చక్రధర్‌రెడ్డి కేశవపట్నం పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు సంబంధిత గ్రానైట్ పరిశ్రమతో పాటు బాధ్యులపై కేసు నమోదు చేసినట్లు కేశవపట్నం ఎస్ఐ వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారులు మాట్లాడుతూ, 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎలాంటి పనుల్లోనూ నియమించడం చట్టవిరుద్ధమని, అలాగే 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలలను స్టోన్ కటింగ్, డ్రిల్లింగ్ వంటి ప్రమాదకర పరిశ్రమల్లో పనిచేయించడం కూడా నిషేధితమని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా గుర్తిస్తే సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో 'ఆపరేషన్ ముస్కాన్-12' కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో పరిశ్రమలు, హోటళ్లు, వర్క్‌షాప్‌లు, వ్యాపార సంస్థలు, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, ప్రతి చిన్నారికి విద్య, భద్రత, సంరక్షణ కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనులపై మేయర్, కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే బీటీ రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి నిర్ణయం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశాలతో హుటాహుటిన చర్యలు**

**ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులకు మేయర్ ఆదేశాలు**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



కరీంనగర్ నగరంలోని తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనుల్లో నెలకొన్న జాప్యం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నేపథ్యంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, గురువారం ఆకస్మికంగా నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల ఆర్వోబీ సమీపంలోని కల్వర్టులో ఓ వృద్ధురాలు పడిపోయిన ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సంబంధిత ఆర్&బీ అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం న్యూఢిల్లీ నుంచి మేయర్ కొలగాని శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడి, మున్సిపల్ కార్పొరేషన్ తరఫున అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో మేయర్ వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి తాత్కాలిక పరిష్కారంగా బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఏసీపీ విజయ్ కుమార్ ఆర్వోబీ నిర్మాణ ప్రాంతానికి చేరుకుని బీటీ రోడ్డు, కల్వర్టు పరిస్థితిని పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించిన మేయర్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు అందుబాటులో లేకపోయినా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే బీటీ రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించారు. సంబంధిత అధికారులకు వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్&బీ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్వోబీ నిర్మాణంలో ప్రధాన అడ్డంకి భూసేకరణ జాప్యమేనని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో భూసేకరణ పూర్తికాక పోవడంతో పనులు ఆలస్యమయ్యాయని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆర్వోబీ నిర్మాణ సమయంలో ప్రజల రాకపోకలకు ప్రత్యామ్నాయంగా చేపట్టాల్సిన బీటీ రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఆ పనులు నిలిచిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వ సేతు బంధన్ పథకం కింద ఆర్వోబీ నిర్మాణానికి అవసరమైన నిధులు పూర్తిగా విడుదల చేసినప్పటికీ పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన నిర్మాణ సంస్థ ప్రతినిధులు భూసేకరణ ప్రక్రియ పూర్తికాగానే పనులు వేగవంతం చేస్తామని, వచ్చే ఆరు నెలల్లో ఒక వైపు ఆర్వోబీ నిర్మాణాన్ని పూర్తి చేసి, ఒప్పందం ప్రకారం వచ్చే ఏడాదిలోపు మొత్తం ఆర్వోబీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని తెలిపారు. అలాగే నగరంలోని పలు డివిజన్లలో వర్షాల ప్రభావానికి గురైన ప్రాంతాలను కూడా మేయర్ పరిశీలించి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వాల మధ్య నిధుల అంశం ఎలా ఉన్నప్పటికీ నగర ప్రజలు ఇబ్బందులు పడకుండా మున్సిపల్ కార్పొరేషన్ తరఫున అవసరమైన బీటీ రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులను అత్యవసరంగా చేపడతామని స్పష్టం చేశారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఐఏఎస్, ఏసీపీ విజయ్ కుమార్, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లక్ష్మారెడ్డి, ఆర్&బీ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

## కుల వివక్షకు తావివ్వొద్దు  కేశవపట్నం ఎస్ఐ శేఖర్‌రెడ్డి

**శంకరపట్నం, జూలై 30 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పర హక్కులను గౌరవించాలని, ఎవరి పౌర హక్కులకూ భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కేశవపట్నం ఎస్ఐ శేఖర్‌రెడ్డి హెచ్చరించారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గురువారం శంకరపట్నం మండలం ధర్మారం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ఐ పేర్కొన్నారు. కులం, మతం, వర్గం అనే భేదాలు లేకుండా అందరూ సోదరభావంతో జీవించాలని, కుల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక దురాచారాలను పూర్తిగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొనాలంటే పరస్పర గౌరవం, సమానత్వ భావనతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పౌర హక్కులను ఉల్లంఘించే చర్యలు, వివక్షకు పాల్పడే వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు విధులను కూడా ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ చింతిరెడ్డి పద్మ, రెవెన్యూ శాఖ అధికారులు, దళిత సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ప్రత్యామ్నాయ పంటల సాగుతో నష్టాలను నివారించండి

**రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి**

**ప్రభుత్వ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలి**

**గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ,అధికారులు, సర్పంచులు**

**కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్, జులై 30 నేషనలిస్ట్ వాయిస్**



నాగర్‌కర్నూల్ జిల్లాలో నెలకొంటున్న ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరం ఉన్న వరి పంట సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ రైతులకు సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని, గ్రామస్థాయిలో ప్రతి రైతుకు ఈ విషయంపై స్పష్టమైన అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితుల్లో వరి సాగు చేస్తే రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం నాగర్‌కర్నూల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వ్యవసాయం, గ్రామాభివృద్ధి, తాగునీరు, ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీల ఆర్థిక నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ మండల స్థాయి సర్వసర సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......, జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదుకాకపోవడంతో పాటు రానున్న రోజుల్లో కూడా వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు సంప్రదాయంగా సాగు చేసే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు నిర్వహించి పంటల ఎంపిక, సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయం, విత్తనాల పంపిణీ వంటి అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు సమయానికి సరైన నిర్ణయం తీసుకుంటే నష్టాలను నివారించడంతో పాటు ఆదాయాన్ని కూడా పెంచుకునే అవకాశం ఉంటుందని, జిల్లాలోని ప్రాజెక్టులో ఇంకా ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, శ్రీశైలం జలాశయానికి కూడా పూర్తిస్థాయిలో నీటి ప్రవాహం ఆశించిన స్థాయిలో జరగడం లేదని కలెక్టర్ వివరించారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున భవిష్యత్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని రైతులకు తెలియజేయాలని సూచించారు. గ్రామ సభలు, రైతు సమావేశాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సర్పంచులు, అధికారులకు సూచించారు. కూరగాయల సాగు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు, ఇతర స్వల్పకాలిక పంటలను ప్రోత్సహించాలని, ఇవి తక్కువ నీటితో మంచి దిగుబడులు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ, సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. భూగర్భ జలాలను విచక్షణా రహితంగా వినియోగిస్తే భవిష్యత్తులో తాగునీటి సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. అందువల్ల భూగర్భ జలాలపై ఆధారపడి అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగిం చడమే ప్రస్తుతం అత్యవసరమని అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టే చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు, రీచార్జ్ నిర్మాణాలు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ నిర్మాణాల వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థాయిలో రైతులకు వివరించాలని, అవసరమైతే మత్స్యశాఖతో సమన్వయం చేసుకుని నీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో ఆర్థిక క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లోని తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించ వచ్చని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే స్పందించే విధంగా గ్రామ పాలన ఉండాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వనపట్ల గ్రామం జిల్లాలో ఆదర్శంగా నిలవడం అభినందనీయమని, ఆ గ్రామ సర్పంచ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, అదే స్ఫూర్తితో ఇతర గ్రామాల్లో కూడా నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్వయం సహాయక సంఘాల ద్వారా అవసరమైన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభం కానున్న రెండో దశ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అర్హుల వివరాలను ముందుగానే సిద్ధం చేయాలని, మొదటి దశలో అవకాశం కోల్పోయిన అర్హులందరికీ రెండో దశలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయిలో పనిచేసే సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని, గ్రామ సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా శాశ్వత పరిష్కారాలు చూపే దిశగా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ఆరోగ్యం విద్య ఉపాధి వంటి అంశాలపై సర్పంచులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ మండల స్థాయి సర్వసభ సమావేశంలో నాగర్‌కర్నూల్ ఆర్డీఓ అర్చన, ఎంపీడీవో చెన్నమ్మ, ఎంఈఓ కురుమయ్య, వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు,

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్లకు చీరల పంపిణీ

**శంకరపట్నం, జూలై 30 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శనీయమని మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం కేశపట్నం మండలంలో కొత్తగట్టు గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గుంటి రాజయ్య తన తల్లిదండ్రులు గుంటి ఎల్లవ్వగోపయ్య స్మారకార్థం మండలంలోని 105 మంది మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు, స్కావెంజర్లకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఈ వయసులోనూ తల్లిదండ్రులను స్మరించుకుంటూ వారి పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ అవసరమైన వారికి అండగా నిలవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు విద్యార్థులకు తల్లుల్లా సేవలందిస్తున్నారని, తక్కువ పారితోషికంతోనూ ఎండవానలను లెక్కచేయకుండా వేడివేడి భోజనం అందిస్తూ పరిశుభ్రతను పాటిస్తున్నారని కొనియాడారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బిల్లులు తన వద్దకు వచ్చిన వెంటనే ఆమోదం తెలుపుతానని హామీ ఇచ్చారు. దాత గుంటి రాజయ్య మాట్లాడుతూ.. తన మిత్రుడి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని, స్వగ్రామం కొత్తగట్టు ఉన్న కేశపట్నం మండలంలోని వంట కార్మికులు, స్కావెంజర్లకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జరీనా, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు, స్కావెంజర్లు పాల్గొన్నారు.



# గంగాధర పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీసు స్టేషన్ ను గురువారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం  వార్షిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన కమీషనర్ కు స్టేషన్ ఎస్సై వంశీకృష్ణ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డ్ అందించిన గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించబడిన విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్ (జజుచీూ) లో పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు టెక్నాలజీ వినియోగంలో భాగంగా ఉపయోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో ఈ-సమన్ల జారీ మరియు అమలు, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్, దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక మరియు ఆర్థికేతర నేరాల సమాచారం, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్/అప్లికేషన్‌లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలన్నారు. పోలీస్ స్టేషన్ కి కేటాయించబడిన పరికరాలను, అలాగే పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ను బ్లూ కోల్ట్స్ సిబ్బంది వినియోగించే తీరును పరిశీలించారు. ఎఫ్ ఐ ఆర్ (ఫీ×=) ఇండెక్స్ ని పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. కేసుల ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని, త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. నమోదైన సైబర్ నేరాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గంగాధర పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను (ఈూ) కేటాయించాలని స్పష్టం చేశారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి రికార్డుల్లో నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై వంశీకృష్ణలతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్‌లో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## నియోజకవర్గంలో 99.59 శాతం ఓటర్ల వివరాల నమోదు పూర్తి మిగిలిన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని

## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్, జులై 30 నేషనలిస్ట్ వాయిస్**

అధికారులకు ఆదేశాలు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని 116వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. 116వ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)తో మాట్లాడిన కలెక్టర్, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ఎంత మేర పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. 116వ పోలింగ్ కేంద్ర పరిధిలో మొత్తం 1,276 మంది ఓటర్లు ఉండగా, వారిలో 99.25 శాతం మంది వివరాలను ఇప్పటికే డిజిటలైజేషన్ చేసినట్లు బీఎల్ఓ తెలిపారు. మిగిలిన కొద్దిమంది ఓటర్ల వివరాలను కూడా మరో రెండు రోజుల్లో పూర్తిచేస్తామని కలెక్టర్‌కు ఆమె వివరించారు. అనంతరం నాగర్ కర్నూల్ నియోజకవర్గం మొత్తం డిజిటలైజేషన్ పురోగతిపై ఆర్డీఓ అర్చన తో కలెక్టర్ ఆరా తీశారు. నియోజకవర్గంలోని 270 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 2,40,571 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,39,563 మంది వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని, దీంతో 99.59 శాతం ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న 1,008 మంది ఓటర్ల వివరాలను ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ధ్రువీకరించి, అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు ఆర్డీఓ



వెల్లడించారు. తాడూరు, నాగర్ కర్నూల్ రూరల్ మండలాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియను ఇప్పటికే వంద శాతం పూర్తిచేసినట్లు కూడా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., ప్రతి అర్హ ఓటరు వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు కావాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల నమోదు విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, నాగర్ కర్నూల్ ఆర్డీఓ అర్చన నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తబితా రాణి, డీటీ కిరణ్ కుమార్, బూత్ లెవల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎడతెరిపి వర్షాలతో నిల్వ నీటి తొలగింపు పనులు వేగవంతం

## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్

**సుల్తానాబాద్ జులై-30 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పద్నాలుగవ వార్డులో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రాంతాల లో నిల్వ నీరు చేరింది. దీంతో స్థానిక కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డులో పర్యటించి, నిల్వ నీటిని తొలగించే పనులను పరిశీలిస్తూ వేగవంతం చేయించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురైనా వెంటనే మున్సిపల్ అధికారులకు లేదా స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..




# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవ అవగాహన కార్యక్రమం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 30:**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, చింతకాని పోలీస్ స్టేషన్ ఎస్ఐ గజ్జెల నరేష్. హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి, అది సమాజంపై చూపే దుష్ప్రభావాలు, పిల్లలు మరియు మహిళలు ఎదుర్కొనే ప్రమాదాలు, అపరిచితుల మాటలను నమ్మకూడదనే జాగ్రత్తలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. పిల్లల భద్రత కోసం కుటుంబ సభ్యులు, పాఠశాలలు, పోలీసులు, సమాజం అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు శాఖ సిబ్బంది, శ్రీ రక్ష హాస్పిటల్ బృందం సభ్యులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం

## 50వ డివిజన్ కార్పొరేటర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా 50వ డివిజన్ కార్పొరేటర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. డివిజన్‌లోని పలు ప్రాంతాలలో విద్యుత్ తీగలు, స్తంభాలకు ప్రమాదకరంగా మారిన చెట్లను, కొమ్మలను తొలగించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రవీణ్ రావు చేపట్టారు. ఈ పనులను స్వయంగా పరిశీలించి, మున్సిపల్ సిబ్బంది కి తగిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ ఈదురుగాలులు, భారీ వర్షాల కారణంగా విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడి షార్ట్ సర్క్యూట్లు జరిగే ప్రమాదం ఉన్న ప్రాంతాలను డివిజన్లో గుర్తించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ వల్ల డివిజన్ ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. "డివిజన్‌లోని పలు ప్రాంతాలలో విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో ప్రమాదకర చెట్ల కొమ్మలను తొలగించినట్లు చెప్పారు. డివిజన్‌లో విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నా, లేదా ప్రమాదకరంగా మారిన చెట్లు ఎక్కడైనా ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలనీ, ప్రజల సౌకర్యార్థం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బోయిన్పల్లి ప్రవీణ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక బిజెపి నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# తెలుగు తో..వెలుగు.తెలుగు ప్రతిభ : గొప్ప "ప్రభ"

## వ్యక్తిత్వ వికాస నిపుణులు మాచన రఘునందన్



"కెన్ యూ స్పీక్ ఇంగ్లీష్.."ఎస్..సార్. "వావ్ యు విల్ గెట్ గుడ్ జాబ్స్.""మీకు తెలుగు రాయడం చదవడం వచ్చా.?!" అబ్బే..అంతగా రాదు సార్."ఐతే..తెలుగు లో రాయడం,తెలుగు చక్కగా చదవడం నేర్చుకోండి.టీ వీ లో..రేడియో లో ఎన్నో అవకాశాలు మనవే. బాల్యం నుంచే తెలుగు చదవడం ,రాయడం పై పట్టు ఉంటే రేడియో,టి వీ ల్లో గళం వినిపించే అవకాశం యువత కు కలసి వస్తుందని వ్యక్తిత్వ వికాస నిపుణులు,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. బుధవారం నాడు ఆయన హైదరాబాద్ లో మాట్లాడుతూ..దూరదర్శన్, ఆకాశవాణి వంటి ప్రభుత్వ మీడియా సంస్థల్లోనే గాక ప్రైవేటు మీడియా లో సైతం గళం ,గాత్రం మధురంగా ఉన్న వాళ్ళు..తెలుగు చక్కగా చదవగలిగితే ప్రసార మాధ్యమాలు వారి తెలుగు ప్రతిభ కు కిరీటం పెడతారని తద్వారా తెలుగు పై పట్టు అవకాశాలు తెచ్చి పెట్టు అని అభివర్ణించారు. తల్లి దండ్రులు ఎంత సేపు తెలుగు తో ఏమ్ లాభం అనే కోణం లో నే ఆలోచించి.పిల్లల్ని తెలిసో తెలియకో తెలుగు కు దూరం పెట్టడం భావ్యం కాదని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు.ఆంగ్లం అవసరమే కానీ మాతృభాష తెలుగు ను చక్కగా చదవగలిగితే శ్రావ్యమైన గొంతు ఉన్న వాళ్ళు తమ కంఠ మాధుర్యం తో రేడియో లో యావత్ ప్రపంచం తమ గళం వినే గొప్ప అవకాశం యువత కు దక్కుతుందన్న ఆశాభావం రఘునందన్ వ్యక్తం చేశారు.అద్భుత గాత్రం ఉన్న ఎంతో మంది యువత కేవలం తెలుగు చక్కగా చదవలేక పోవటం వల్లే కొన్ని మంచి అవకాశాలకు దూరంగా ఉండాల్సిన అగత్యం ఏర్పడుతుందని "మాచన" అభిప్రాయపడ్డారు.యువ వాణి కి రేడియో కూడా ఓ గొప్ప మాధ్యమం అని రఘునందన్ వివరించారు.ఇక నైనా బాలలకు తెలుగు రాయడం చదవడం పై ఆసక్తి పెరిగేలా చేస్తే..ఎంతో ఉపయుక్తం గా ఉండటమే గాక,వారు పెద్ద వాళ్ళు అయ్యాక "నేను తెలుగు చదవలేను" రాయలేను అనే బాధ కలగడానికి అవకాశం ఉండదు అని రఘునందన్ సూచించారు. ప్రథమ భాష గా కాక పోయినా ద్వితీయ,లేదా తృతియ భాష గా తెలుగు కు ప్రాధాన్యం ఇస్తే..భవిష్యత్ లో తెలుగు చక్కగా చదవడం రాయడం వచ్చే వాళ్ళు ఎవరైనా ఉన్నారా అని అన్వేషించే అగత్యం ఏర్పడదని మాచన రఘునందన్ అన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా నూతన మైసమ్మ దేవాలయ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు

## - వేడుకల్లో పాల్గొన్న మేయర్ కోలగని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ పదో డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన మైసమ్మ దేవాలయ అమ్మవారి ప్రతిష్టా మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. అమ్మవారి ప్రతిష్ట మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ,స్థానిక కార్పొరేటర్ కొమరయ్య లు హజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ప్రతిష్టించిన శ్రీ మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ప్రతిష్టా కార్యక్రమాలను కన్నుల పండుగగా చేపట్టారు. కాలనీ ప్రజలు అందరూ కలిసికట్టుగా పండుగ వాతావరణంలో అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేయడంతో దేవాలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతను ఇస్తాయని తెలిపారు. స్థానిక కాలనీవాసులందరూ ఐక్యతతో ముందుకు వచ్చి నూతన దేవాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులు కరీంనగర్ నగర ప్రజలందరిపై ఉండాలని, నగరం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు తన వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక కాలనీ పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# నవజాత శిశువులలో వచ్చే అండాశయ సిస్ట్యూ కు యశోద ఆసుపత్రిలో అరుదైన చికిత్స విజయవంతం

**శంషాబాద్. జూలై 30 . నేషనలిస్ట్ వాయిస్ .**

పుట్టుకతోనే ఎడమ అండాశయంలో పెద్ద శిష్టో తో జన్మించిన పీటర్ ఆడ శిశువుకు మలక్ పేటలోని యశోద ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు . గురువారం శంషాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కే శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ కేసు వివరాలను వివరించారు. నవజాత ఆడ శిశువులలో అరుదైన అండాశయ శిష్ను గుర్తించడం ద్వారా సకాలంలో చికిత్స అందిస్తే తీవ్ర సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉంటాయని తెలిపారు. అండచే పనితీరును సంరక్షించడం , బయోప్సీలో క్యాన్సర్ కాదని నీటి దారుణ కావడం జరిగిందని తెలిపారు. యశోద ఆసుపత్రిలోని బహుళ విభాగాల సమన్వయంతో నవజాత శిశువులకు అత్యాధునిక వైద్య సేవలు అందించగల సామర్థ్యానికి ఈ కేసు నిదర్శనంగా ఉన్నదని వివరించారు . గర్భధారణ సమయంలో నిర్వహించే స్కానింగ్లు , పుట్టిన వెంటనే చేసే నవజాత శిశు పరీక్షల ద్వారా పుట్టుకతో వచ్చే అనేక లోపాలను ముందుగానే గుర్తించి ముందుగానే చికిత్స చేయవచ్చుని యశోద ఆసుపత్రి వైద్య బృందం నిరూపించిందని తెలిపారు . అత్యధిక ఇమేజింగ్ సదుపాయాలు, నియునేటల్ ఇంటెన్సీ కేర్ యూనిట్లో అనుబాగ్నులైన పియాట్రిక్ సర్జన్లు నియోనాటలజిస్టులు అనస్తీసి అనే పనులు బహుళ విభాగల వైద్యుల సమన్వయంతో నవజాత శిశువుకు ప్రపంచ స్థాయి వైద్య సేవలను యశోద హాస్పిటల్ అందిస్తుందని వారు తెలిపారు .




# అంగన్వాడి కేంద్రాలు సంక్షేమ సేవలు సమర్ధవంతంగా అందించాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 30**

యాదాద్రి భువనగిరి జిల్లా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా జరుగుతున్న సంక్షేమ సేవలు మరింత సమర్థవంతంగా అందించాలి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హల్ లో జిల్లా మహిళా, శిశు ,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన సీడీపీఓలు,సూపర్‌వైజర్లతో బాల్య వివాహలు,త్రీవ్ర లోప పోషణ ఉన్నా పిల్లలు, రక్తహీనతతో ఉన్న గర్భిణీ స్త్రీలు,దత్తత,బాల కార్మికులు,అనాధ పిల్లల సంరక్షణ,పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల వారీగా లబ్ధిదారుల వివరాలు,తీవ్రమైన పోషకాహార లోపం మోస్తరు పోషకాహార లోపం ఉన్న చిన్నారుల వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడీ టీచర్ పిల్లల పోషకాహార స్థితిని సక్రమంగా అంచనా వేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని,పిల్లల బరువులను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా గుర్తించిన పిల్లలను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లి వైద్యాధికారుల ద్వారా చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సూపర్‌వైజర్ తమ పరిధిలో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీల పూర్తి సమాచారాన్ని కలిగి ఉండి,వారికి అవసరమైన సేవలు అందేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాల నివారణలో చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ,గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు,మండల బాలల పరిరక్షణ కమిటీలు చురుకుగా పనిచేసేలా ఫీల్డ్ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. త్వరలో శాఖల వారీగా ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సమావేశాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ,జిల్లాలో నిర్మాణాలు,మౌలిక సదుపాయాలు అసంపూర్తిగా ఉన్న సఖి కేంద్రాలు,అంగన్‌వాడీ కేంద్రాల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కృతిక, సాత్విక్ నాయక్,జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్,సీడీపీఓలు శైలజ, వెంకటరమణ,స్వరాజ్యం, నాజీ,అనంతలక్ష్మి,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సూపర్‌వైజర్లు,ఐసీపీఎస్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వర్షాల ధాటికి సిరిసిల్లలో నేలకొరిగిన భారీ వృక్షం

## మినీ వ్యాన్‌పై పడి ఒకరికి తీవ్ర గాయాలు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జూలై,30**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని ప్రధాన వ్యాపార ప్రాంతమైన పెద్ద బజార్‌లో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల ధాటికి ఓ భారీ వేపచెట్టు ఒక్కసారిగా నేలకూలింది. ఈ ప్రమాదంలో మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లి గ్రామానికి చెందిన అరుకుటి రాజు అనే వ్యక్తి గురువారం తన మినీ వ్యాన్‌లో సిరిసిల్ల కలెక్టరేట్‌కు బయలుదేరాడు. గాంధీ చౌరస్తా నుంచి పెద్ద బజార్ మీదుగా వెళ్తుండగా, హనుమాన్ ఆలయ సమీపంలోకి రాగానే రోడ్డు పక్కన ఉన్న భారీ వేపచెట్టు ఒక్కసారిగా ఆయన వ్యాన్‌పై కూలిపోయింది. ఈ ప్రమాదంలో రాజుకు తీవ్ర గాయలాయ్యాయి వెంటనే స్పందించిన స్థానికులు ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, వాహనదారులు వెంటనే అప్రమత్తమై రాజును వ్యాన్ నుండి బయటకు తీసి, చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న విద్యుత్, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు ఘటన స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



# వేములవాడ కు చేరుకున్న మంత్రులు తుమ్మల, అడ్లూరి

## స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 30**

జిల్లా పర్యటనలో భాగంగా వేములవాడ కు చేరుకున్న మంత్రులు జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. వరుణ యాగంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, సంజయ్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయడం కోసం కరీంనగర్ లో కార్మిక లోకం కదం తొక్కాలి

## కార్మిక చట్టాలను,హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలి.

## సిపిఐ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

సెప్టెంబర్ 6నుండి 8వ తేదీ వరకు కరీంనగర్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసి నాలుగవ మహాసభలను విజయవంతం చేయడానికి కార్మిక లోకం కరీంనగర్ లో కదం తొక్కాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు.మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ వద్ద గల కార్మికుల విశ్రాంతి కార్యాలయం ఆవరణశీలో హమాలీ కార్మికుల సమావేశం ఏఐటీయూసీ అధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏఐటీయూసీ అంటేనే దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి ఆశా జ్యోతిగా నిలుస్తుందని,స్వాతంత్ర్యానికి పూర్వం ఆవిర్భవించిందని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వామి అయినది ఏఐటీయూసీ అని,ఆనాటి నుండే కార్మిక హక్కుల కోసం, వేతనాల పెంపు కోసం,శ్రమకు తగ్గ ఫలితం కోసం,సంఘటిత,అసంఘటిత రంగాలతో పాటు పెట్టుబడి దారుల చేతుల్లో దోపిడీకి గురవుతున్న కార్మికులను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమించిందని,ఎన్నో పోరాటాల మూలంగా అనేక చట్టాలు, హక్కులను కాపాడుకుంటూ వచ్చిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎనభై ఏళ్ళు కావస్తున్నా కార్మికుల బ్రతుకులు మారడం లేదని,బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని,పోరాడిసాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను హరిస్తుందని,చెమటోడ్చి శ్రమను నమ్ముకొని జీవిస్తున్న కార్మికుల బ్రతుకులు బుగ్గిపాలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని దాన్ని తిప్పికొట్టాలంటే కార్మికులు ఏకం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో అనేక ప్రాంతాల్లో కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉందని,నాటి నుండి నేటి వరకు కార్మికుల ప్రతీ కష్టంలో అండగా నిలబడేది ఒక్క ఏఐటీయూసి మాత్రమేనని పేర్కొన్నారు.కార్మిక ఉద్యమాలకు నిలయమైన కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్మికునిపై ఉందని అందుకు మహాసభలకు కార్మికులు అండగా ఉండాలని,కార్మికులకు ఏఐటీయూసీ అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని వెంకటరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,రైల్వే హమాలీ సంఘం అధ్యక్షుడు కాశెట్టి లక్ష్మయ్య, గాండ్ల రమేష్ ఉపాధ్యక్షులు, నాయకులు జంగ శంకర్, రఘుపతి, నగేష్ , హమాలి కార్మికులు పాల్గొన్నారు.



# పాఠశాలే ప్రాణంగా విద్యార్థులే ప్రపంచంగా ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి 34 ఏండ్ల ఉద్యోగ స్ఫూర్తి ప్రస్థానం

**సిరిసిల్ల, జూలై 30 నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోవని తన సేవలతో నిరూపించిన ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ చకినాల శ్రీనివాస్ ఈ నెల 31న పదవీ విరమణ పొందనున్నారు. మూడున్నర దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా వేలాది మంది విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసిన ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఒక పాఠశాల అభివృద్ధి అంటే కేవలం భవనాలు కాదు... విద్యార్థుల భవిష్యత్తు, సమాజ విశ్వాసం, ఉపాధ్యాయుల అంకితభావం కలిసి నిర్మించే ఉద్యమమని ఆయన కార్యాచరణ చాటిచెప్పింది. 1965 జూలై 30న రాజన్న సిరిసిల్ల జిల్లా దుమాలలో హనుమయ్య, నర్సమ్మ దంపతులకు జన్మించిన శ్రీనివాస్ ప్రాథమిక విద్యను స్వగ్రామంలో, ఉన్నత విద్యను సిరిసిల్ల, హైదరాబాద్‌లలో పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీతో పాటు ఎంఎస్సీ (గణితం), ఎంఎస్సీ (భూగోళశాస్త్రం), ఎంకాం, ఎంఎడ్ వంటి ఉన్నత విద్యార్హతలు సాధించి విద్యారంగంలో అరుదైన గుర్తింపు పొందారు. 1992 నవంబర్ 17న ఆదిలాబాద్ జిల్లా బోథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఆయన, సిరిసిల్ల, కరీంనగర్ తదితర ప్రాంతాల్లో సేవలందించి 2018లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సిరిసిల్ల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టారు.

### 86 నుంచి 322 మంది విద్యార్థుల వరకు...

2018 జూలై 7న ఆయన సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడుగా బాధ్యతలు చేపట్టే సమయానికి పాఠశాలలో కేవలం 86 మంది విద్యార్థులు మాత్రమే ఉండగా, తరగతులకు హాజరైన వారు 31 మందే. అయితే ఇంటింటి ప్రచారం, బడిబాట, తల్లిదండ్రులతో సమావేశాలు, స్వయం సహాయక సంఘాలతో చర్చలు, నాణ్యమైన బోధన, సౌకర్యాల కల్పన వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా పాఠశాలపై ప్రజల్లో విశ్వాసం పెంచి విద్యార్థుల సంఖ్యను 322కు చేర్చడం విశేషం.

### దాతల సహకారంతో ఆదర్శ పాఠశాలగా...

పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 20 కంప్యూటర్లతో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్, ప్రతి తరగతి గదికి డిజిటల్ ప్రొజెక్టర్లు, 11 సీసీ కెమెరాలు, గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, ఆర్వో ప్లాంట్, ఫర్నిచర్, ఇనుప బీరువాలు, మరుగుదొడ్లు, హ్యాండ్‌వాష్ యూనిట్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రతి విద్యార్థికి పలు సంవత్సరాలుగా ఉచితంగా నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, టైలు, బెల్టులు, ఐడీ కార్డులు, షూస్, భోజన ప్లేట్లు, టీషర్టులు అందించారు. గత ఏడాది 300 స్కూల్ బ్యాగులు, 20 సైకిళ్లు బాలికలకు అందించడం విశేషం.

### ఫలితాల్లోనూ ప్రతిభ...

ఆయన హయాంలో పలుమార్లు పదో తరగతి ఫలితాల్లో సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఎన్ఎంఎంఎస్ ఎంపికలు, ఇన్‌స్పైర్ సైన్స్ అవార్డులు, యోగా జాతీయ స్థాయి ఎంపికలు, రాష్ట్రస్థాయి సైన్స్ ప్రాజెక్టులు, క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో విద్యార్థులు అనేక విజయాలు సాధించారు.

### పుస్తక రచయిత... పాఠ్యపుస్తకాల రూపకర్త...



ఉపాధ్యాయుడిగానే కాకుండా రచయితగా కూడా డాక్టర్ శ్రీనివాస్ విశేష కృషి చేశారు. తెలంగాణ జల వనరులు, తెలంగాణ భౌగోళిక విజ్ఞాన సర్వస్వం, రాజన్న సిరిసిల్ల జిల్లా సమగ్ర స్వరూపం వంటి గ్రంథాల రచనలో భాగస్వాములయ్యారు. తెలంగాణ ప్రభుత్వ 6, 7, 8వ తరగతి సామాజిక శాస్త్ర పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ఇంటర్మీడియట్ భూగోళశాస్త్ర సబ్జెక్టు కమిటీ సభ్యుడిగా కూడా సేవలందించారు.

### సెలవుల కంటే సేవకే ప్రాధాన్యం

34 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో సాధారణ సెలవులను కూడా అత్యంత అవసరమైన సందర్భాల్లో మాత్రమే వినియోగించారు. ముఖ్యంగా 2023 జనవరి 28 నుంచి 2025 ఆగస్టు 19 వరకు దాదాపు రెండేళ్ల ఏడు నెలల పాటు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా విద్యార్థుల కోసం సేవలందించడం ఆయన విధి నిబద్ధతకు నిదర్శనం.

### ఆవిష్కరణలకు చిరునామా

వేసవి శిబిరాలు, కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లిష్, లైఫ్ స్కిల్స్, సైన్స్ ఎగ్జిబిషన్లు, ఆరోగ్య శిబిరాలు, బయోడైవర్సిటీ కార్యక్రమాలు, పిచ్చుకల గూళ్ల తయారీ, మట్టి గణపతులు, కంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, ఎనర్జీ క్లబ్, కిచెన్ గార్డెన్, హరితహారం, డిజిటల్ కంటెంట్ వినియోగం, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, విహారయాత్రలు, పూర్వ విద్యార్థుల సన్మానాలు... ఇలా పాఠశాలను ఒక సజీవ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దారు.

### పురస్కారాలు

2022లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి, 2025లో జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా సత్కరించారు.విద్యారంగంతో పాటు జలసాధన వేదిక, తెలంగాణ విద్యావంతుల వేదిక, సాగునీటి ఉద్యమం, ఉపాధ్యాయ సంఘాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకైన పాత్ర పోషిస్తూ సమాజానికి తనవంతు సేవ అందించారు. పదవీ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమేనని, సేవకు కాదని తన జీవితంతో నిరూపించిన డాక్టర్ చకినాల శ్రీనివాస్... విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే గురువు, ఆదర్శ ప్రధానోపాధ్యాయుడిగా గుర్తుండిపోతారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలు, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 30, పినపాక ప్రతినిధి**



అశ్వాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మాదకద్రవ్యాల నిర్మూలన, యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్ కౌన్సిలర్ సి.హెచ్. వీర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ర్యాగింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, పరస్పర గౌరవంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషుబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితానికి బంగారు భవిష్యత్తును నిర్మించుకునే కీలక సమయమని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, విలువలు, క్రమశిక్షణతో ముందుకు సాగితే తల్లిదండ్రులకు, కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టించుకోని సంబంధిత అధికారులు

## - దుర్గ్యాల సుధాకర్ (సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 30, పినపాక ప్రతినిధి.**

మణుగూరు: మున్సిపాలిటీలో అభివృద్ధి కొరకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ కొంత నిధులు కేటాయించి సైడ్ కాలువలు డ్రైనేజీ, కల్వర్టులు బ్రిడ్జి ల నిర్మాణం చేపట్టి పనులు చేపిస్తూ ఉంటే దానికి సంబంధించినటువంటి ఆ శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తా ఉందని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ అన్నారు. దీనికి ఉదాహరణ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చేపల మార్కెట్ ఏరియాలో చర్చి బజార్లో ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడల్లా కాలువ పొంగి బ్రిడ్జి మీద నుంచి నీరు ఇళ్లలోకి చేరుతుందని, ఈ ఇబ్బందిని గమనించిన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు దీనిని ఎత్తు పెంచాలని ప్రజల విజ్ఞప్తి మేరకు కొన్ని నిధులు కేటాయించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి0చినారు. బ్రిడ్జి పనులు పూర్తయి చాలా రోజులు కావస్తున్న బ్రిడ్జి అటు సైడ్ ఇటు సైడ్ మట్టి పోయాల్సి ఉండగా చెరువు మట్టి పోసి ,కొంత పక్కనే ఉన్న కాలువలో ఉన్న మట్టిని తీసి అక్కడ వేయడంతో వర్షం కురవడంతో నీరు నిలిచి పోయింది. కనీసం మనసులు కాలి బాటన కూడా నడిచే పరిస్థితి కూడా లేకుండా తయారైందని , నీరు అక్కడ పేరకపోయి ఉండడంతో బురదమయంగా మారింది సదరు కాంట్రాక్టు కనీసము నీటిని ఎలా బయటికి పంపించాలి అనే ఆలోచన కూడా లేకుండా వదిలేసి వెళ్లిపోయారు. ఆ ప్రాంత ప్రజలు కాలిబాటను కూడా లేకుండా ఇబ్బంది గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత ఏ ఈ దీనిని కలగజేసుకుని నీరు బయటకు పోయే విధంగా ఏర్పాటు చేయాలని, కాలిబాటన పోయే పాదాచార్లకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కన్నెబోయిన ప్రసాద్.,ఆదరణ రాములు, నారాయణ, నరసింహారావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు : బీజేవైఎం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జులై 30**

ఫీజుల బకాయి బిజెపి లడాయి అనే నినాదంతో నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు పేర్ల గణేష్ ఆధ్వర్యంలో డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.15,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పేద, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు.అదేవిధంగా ఫీజులు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులకు చదువు పూర్తయ్యాక సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యాసంస్థల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునిరేత్తి నట్టు వ్యవహరిస్తే విద్యార్థులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని హెచ్చరించారు.వెంటనే బకాయిలు చెల్లించకపోతే ఎమ్మెల్యే లను , మంత్రులను ప్రజల్లో తిరగనివ్వమని,వారి ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు వంశీ,సుగుణాచారి,సాయి చందు,రాజు,గణేష్ సాయి ప్రదీప్ భరత్ రాజేష్ శివ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ పంప్ హౌస్ ను సందర్శించిన రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీమతి పవని గౌడ్

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 30, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు శ్రీమతి పావని గౌడ్ దీ+ కొత్తూరు పరిధిలో ఉన్నటువంటి సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులలో సీతారామ ప్రాజెక్ట్ ఒకటని ఆమె పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతాంగ అభివృద్ధికి బాటలు వేస్తుందని చెప్పారు. అనంతరం స్థానిక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష&కార్యదర్శి కోడి అమరేందర్ యాదవ్, మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ (పంప్ హౌస్ ) ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు తెలంగాణ రైతులందరికి సాగునీ రు అందించి సస్యశ్యామలం చేయడం చాలా ఆనందదాయకం అని అన్నారు అదేవిధంగా స్థానికంగా ఉన్నటువంటి రైతులకు గోదావరి జలాలతో చివరి ఎకరం తడిసే వరకు దీ=హా పోరాటం కొనసాగుతుందని వారు తెలియజేశారు.అదేవిధంగా అమలు గాని 6 గ్యారంటీలు 420 హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పరిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజానీకం సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,సీనియర్ నాయకుడు జాలే రామకృష్ణారెడ్డి,సర్పంచులు మర్రి సంధ్య,కోర్స అలివేలు,మండ్రు రామకృష్ణ,కోండ్రు సోమయ్య,మాజీ సర్పంచ్ కోడి కృష్ణవేణి,మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,మండల వాజ సెల్ అధ్యక్షులు& ఉప సర్పంచ్ చల్లా రాజేష్,మండల బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివారపు డాక్టర్ బాబు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపెన శ్రీను,మాజీ ఎంపీటీసీ గొర్రెముచ్చ వెంకటరమణ,నాయకులు కడారి వేణు,మందా హుస్సేన్,శెట్టిపల్లి శేఖర్,హర్షవల్లి పవన్,పొడిశెట్టి రాములు గౌడ్,చలమల్ల ఉపేందర్ గౌడ్,పొడిశెట్టి వెంకన్న గౌడ్,మల్లేష్ గౌడ్,కాదర్ గౌడ్ బర్ల మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపాలెం సర్వే నెం.218 పట్టాదారులకు న్యాయం చేయాలి

## బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన పగడాల నాగరాజు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 30**

2009 లో కాంగ్రేస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో ఖమ్మం పట్టణంలో 3000 వేల మంది పేదలకు పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించకుండా చేతులు దులుపుకున్నారు స్థలాల కోసం పండితులు తిరగని ఆఫీస్ లేదు కానీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం కెసిఆర్ ముఖ్యమంత్రి ఐన నతరువాత రఘునాథపాలెం గ్రామం, సర్వే నెం.218లో మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పేదలకు పంపిణీ చేసిన 650 పట్టాదారుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం నగర బీఆర్ఎస్ మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేసిన ఇంటి స్థలాలపై ప్రస్తుతం అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవే, మోడల్ స్కూల్ నిర్మాణం పేరుతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ కారణంగా సుమారు 300 మంది పట్టాదారులు తమ ఇళ్ల నిర్మాణంపై తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అయితే పేదల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు నష్టం కలగకుండా సముచిత న్యాయం చేయాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించి వారి హక్కులను కాపాడాలని కోరారు. అదేవిధంగా, అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో ప్రభావితమవుతున్న పట్టాదారులకు తక్షణమే పరిష్కారం



చూపాలని, మిగిలిన పట్టాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం సర్వే నెం.218 పట్టాదారులు, బాధిత కుటుంబాలు, బీఆర్ఎస్ నాయకులుమాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి పొదిల నాగరాజు పాల్గొన్నారు.

## ఉచిత చెస్ట్ మరియు శ్వాస కోస వ్యాధుల సంబంధిత వైద్య శిబిరాన్నిగుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 30**

సిరిసిల్లలోని గాంధీనగర్ లో జిల్లా ప్రభుత్వ వైద్య యంత్రాంగం తరుపున ఉచిత చెస్ట్ మరియు శ్వాస కోస వ్యాధుల సంబంధిత వైద్య శిబిరాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో దగ్గు, దమ్ము, శ్వాస సంబంధిత వ్యాధుల నిర్ధారణ కొరకు డిజిటల్ చెస్ట్ ఎక్స్-రే ఉచితంగా చేయడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరంలో వార్డు ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్, 18 వ వార్డు కౌన్సిలర్ మేర్గు మంజుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, రేడియోగ్రాఫర్ బాలు, ఎదీ సూపర్ వైసర్ సంతోష్ ,ూచీవీ అన్నపూర్ణ, ఆశ వర్కర్ శ్రీవేణి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురువాలి

**మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రుల పూజలు**

**స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 30**

సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని జిల్లా ఇంచార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. జిల్లా పర్యటనలో భాగంగా వేములవాడ కు చేరుకున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. మంత్రులకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోకి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, సంజయ్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి ఆశీర్వచనం చేసి.. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. అలాగే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జూలై 30వ తేదీ నుండి ఆగస్టు 1వ తేదీ వరకు సత్వర సద్యఃసువృష్టి (సకాల వర్షప్రాప్తి) కోసం ఋశ్యశృంగ ప్రతిష్ఠ, వరుణయాగం, వరుణ పర్జన్య జపానుష్ఠానాలు, హవనాలు, శ్రీ భీమేశ్వర స్వామివారికి సంతత ధారాభిషేకం నిర్వహించనున్నారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు యాగశాలలో వరుణయాగాన్ని అధికారికంగా ప్రారంభించారు. భీమేశ్వర సదన్‌లోని ఈశాన్య మూలలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం భీమేశ్వర సదన్‌లో ఏర్పాటు చేసిన వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా గౌరవ ప్రభుత్వ విప్



మరియు వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారు శాలువాలతో గౌరవ మంత్రులను సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, వరుణయాగం అనేది కేవలం ఆధ్యాత్మిక క్రతువే కాకుండా లోకకళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించే మహోన్నత వైదిక సంప్రదాయమని పేర్కొన్నారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడం ద్వారా చెరువులు, కుంటలు, జలాశయాలు నిండిపోతాయని, భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతులకు సాగునీరు సమృద్ధిగా లభించి పంటలు బాగా పండుతాయని తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిస్తే రైతులు ఆర్థికంగా బలోపేతం అవడంతో పాటు రాష్ట్రం వ్యవసాయరంగంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని, ప్రజలకు తాగునీటి సమస్యలు తీరడంతో పాటు పర్యావరణ సమతుల్యత కూడా నెలకొంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, తెలంగాణ సస్యశ్యామలంగా వెలుగొందాలని ఆకాంక్షిస్తూ ఈ వరుణయాగాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి రమాదేవి, అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 31సాయంత్రం లోగా ఎన్యూమారేషన్ ఫారాలు బిఎల్‌ఓలకు అందజేయాలి - తహసిల్దార్ సూర్యప్రకాష్

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 30, పినపాక ప్రతినిధి.**



అశ్వాపురం మండలం లో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ సవరణ, డిజిటలైజేషన్ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో నిమగ్నమై బూతు లెవెల్ అధికారులు, బూతులు సూపర్వైజర్స్, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, పనిచేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఇప్పటికే గుర్తించబడిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు (బి ఎల్ ఏ), క్షేత్రస్థాయిలో సిబ్బందికి సహకారం అందించాలని, ప్రతీ ఓటర్ లో చైతన్యం కల్పించాలని, ప్రతి ఒక ఓటరు తాము నింపిన ఎన్యమరేషన్ ఫారాలను తప్పనిసరిగా 31, జూలై నాటికి సంబంధిత బూతు లెవల్ అధికారులకు అందజేయాలని అశ్వాపురం మండల తహసిల్దార్ సూర్యప్రకాష్ కోరారు, అనంతరం ఆగస్టు మూడో తేదీ లోపు మీరు అందజేసిన ఫారాలను డిజిటలైజేషన్ చేయబడతాయని తెలిపారు, ఆలస్యం చేయకుండా త్వరగా మీ వద్ద ఉన్న ఫారాలను నింపి సంబంధిత బీఎల్ఓ లకు అందజేసి మీ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని తహసిల్దార్ సూచించారు, గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఫామ్ల డిజిటలైజేషన్ ప్రక్రియ బూతు లెవల్ లో కాకపోతే వెంటనే ఈ ప్రత్యేక కేంద్రాలలో సంప్రదించాలని, ఆయన సూచించారు, ఎస్ ఐ ఆర్ సవరణ,డిజిటలైజేషన్ ప్రక్రియ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా సమన్వయంతో కలిసి పనిచేసి తేదీ. జూలై 31 సాయంత్రం వరకు మండల వ్యాప్తంగా లక్ష్యంగా పూర్తి చేయాలని సూచించారు, ప్రతి ఓటరు తమకు అందిన ఎన్యూమరేషన్ ఫామ్ పూర్తిచేసి సంబంధిత బూతు లెవల్ అధికారికి గాని, కార్యాలయాల్లో గాని సబ్మిట్ చేయాల్సి ఉంటుందని, లేనిపక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని గుర్తించాలని ఆయన సూచించారు.

## చండూరులో నూతన బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జూలై 30**

నల్గొండ జిల్లా చండూరు పట్టణంలో పెరుగుతున్న జనాభా,ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన బస్టాండ్ నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని గురువారం మున్సిపాలిటీ పర్యటన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ఆయన బస్టాండ్ లో మొత్తం తిరుగుతూ శిధిలావస్థలో ఉన్న బస్టాండ్ తో పాటు మూత్రశాలల నిర్మాణాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ప్రయాణికులకు సరిపోకపోవడంతో పాటు, రోజురోజుకు పెరుగుతున్న రాకపోకల కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విశాలమైన నూతన బస్టాండ్ నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అయితరాజు మల్లేష్, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన : కొమ్ము గణేష్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జులై 30**



రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్, మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా కొమ్ము గణేష్ మాట్లాడుతూ, వెల్మకన్నె ఫీడర్ ఛానల్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో పరిసర గ్రామాలైన కొండాపురం, పుల్లెంల, బొడంగిపర్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు,సాగునీరు అందక వేల ఎకరాల వ్యవసాయ భూములు బీడుగా మారే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్‌వెల్లపై ఆధారపడుతున్న రైతులు పెరుగుతున్న విద్యుత్ ఖర్చులు,భూగర్భ జలాల క్షీణతతో తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, సాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే నీ కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు,రైతుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ప్రజలతో కలిసి ఉద్యమాలకు కూడా సిద్ధంగా ఉంటానని కొమ్ము గణేష్ స్పష్టం చేశారు, రైతుల ప్రయోజనాలను కాపాడే వరకు తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## ఆగస్టు 1న ఉపాధ్యాయులకు బాలల హక్కులపై శిక్షణ

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

బాలల హక్కులు, భద్రత, సంక్షేమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా పాఠశాలల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ అయిన ఉపాధ్యాయులకు ఆగస్టు 1న ఒకరోజు ప్రత్యేక అవగాహన శిక్షణ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు "మిషన్ బాల సురక్ష, శిక్షా మరియు న్యాయ2026" లో భాగంగా జిల్లా విద్యాశాఖ సమన్వయం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి కే. రాణి నిర్వహణలో జిల్లా కోర్టు ఆవరణలోని 'న్యాయ సేవా సదన్'లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ శిక్షణలో బాలలపై వేధింపులు, లైంగిక దాడులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నివారణ చర్యలతో పాటు ఉచిత న్యాయ సేవలపై నిపుణులు అవగాహన కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయాధికారులు, నామినేట్ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, న్యాయ సేవా వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన ప్రతినిధులంతా ఆగస్టు 1న ఉదయం 10-00 నుండి సాయంత్రం 5-00 గంటల వరకు జరిగే సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## ఫిన్లాండ్ వెళ్లొచ్చిన ఉపాధ్యాయులు కమలాకర్, శ్రీనివాస్ లను సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 30 జూలై (నేషనలిస్ట్ వాయిస్)**



అంతర్జాతీయ విదేశీ విద్య అధ్యయనానికై ఫిన్లాండ్ వెళ్లొచ్చిన జన్నారం మండల ఉపాధ్యా యులయిన దాముఖ కమలాకర్ జాజాల శ్రీనివాసులను గురువారం రాష్ట్ర ముఖ్య మంత్రిరేవంత్ రెడ్డి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం జూబ్లీహిల్స్ హైదరాబాద్ నందు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారిని సత్కరించారు. ఫిన్లాండ్ విద్యా వ్యవస్థ పై అధ్యయనం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును, ఫిన్లాండ్ విద్యా వ్యవస్థ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ,ఎన్రోల్మెంటును (అడ్మిషన్లను) గణనీయంగా పెంచినందుకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కిష్టాపూర్ ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీ దాముక కమలాకర్, ఎంపీపీఎస్ అక్క పెల్లి గూడెం ఉపాధ్యాయులు జాజాల శ్రీనివాసులను ముఖ్యమంత్రి అభినందిస్తూ శాలువాతో సత్కరిస్తూ జ్ఞాపికను అందజేసి అభినందించారు. మొత్తం రాష్ట్రంలోనే ఈ ఇద్దరు ఉపాధ్యాయులను మాత్రమే సన్మానించడం పట్ల ఉపాధ్యాయులు కమలాకర్ శ్రీనివాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్రటరీ శ్రీమతి డాక్టర్ యోగితారాన విద్యాశాఖ కమిషనర్లు నవీన్ నికోలస్ ,శ్రీదేవ సేన ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ రమేష్ గారు జన్నారం మండల విద్యాధికారి బానోతు రాజేందర్, కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, జైపూర్ ఎంఈఓ బి శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారి జంబోజు సత్తయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన్నారం మండల ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు ఆ ఉపాధ్యాయులకుఅభినందనలు తెలియ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మణికొండ డివిజన్‌లో జలమండలి అధికారుల పర్యటన సమస్యల పరిష్కారానికి హామీ

**నార్సింగి, జులై 30( నేషనలిస్ట్ వాయిస్ ).**



నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని నెమలినగర్ జేఎన్‌యూఆర్ఎం కాలనీ మరియు 60 గజాల ప్రాంతంలో తాగునీటి సమస్యలను పరిశీలించేందుకు హెచ్ఎం డబ్ల్యూఎస్–ఎస్‌బీ మణికొండ డీజీఎం వెంకటేష్, మేనేజర్ మజీద్‌లు గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. గత నెలలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివిధ శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేసిన సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ఇచ్చిన ఆదేశాల కనుగుణంగా అధికారులు నేరుగా కాలనీకి వచ్చి సమస్యలను పరిశీలించారు. ముఖ్యంగా జేఎన్‌యూఆర్ఎం కాలనీలో ఒక బ్లాక్‌లోని 24 ఫ్లాట్లకు కలిపి కేవలం ఒకే వాటర్ కనెక్షన్ ఉండటంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రతి ఫ్లాట్‌కు వ్యక్తిగత కనెక్షన్ మంజూరు చేయాలని కోరారు. అలాగే 60 గజాల ప్రాంతంలో నీటి పైప్‌లైన్ చిన్నదిగా ఉండటంతో నీరు సరిగ్గా రావడం లేదని, 185, 207 రోడ్లలో నూతన పైప్‌లైన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. బోనాల పండుగను పురస్కరించుకుని మంచినీటి సరఫరా సమయాన్ని మరో 30 నిమిషాలు పెంచాలని కాలనీ వాసులు కోరారు. కాలనీ వాసులు వివరించిన సమస్యలపై డీజీఎం వెంకటేష్ సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ద్వారా ఈ సమస్యలను ప్రభుత్వానికి నివేదించి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంటే ఎమ్మెల్యే సహకారంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. బోనాల నేపథ్యంలో నీటి సరఫరాను పెంచాలని అక్కడికక్కడే లైన్‌మెన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ కుమార్, జేఎన్‌యూఆర్ఎం కాలనీ సంఘం అధ్యక్షుడు డి. వంశీ, షరీఫ్, 60 గజాల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, అశోక్ దండిగాలా, శ్రీను, రామాంజనేయులు, రఘు, మేకల అశోక్, నాగేష్ గౌడ్, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656